# సూర్య

నేటి దినపత్రిక

వైఎస్ఆర్ కడప / అన్నమయ్య

17 శనివారం ఆగస్టు 2024 పేజీలు 08


## వైభవంగా వరలక్ష్మి దేవి వేడుకలు



వార్త 8లో









## కొండలను పిండి చేస్తున్న ఘనులు - అడ్డగోలుగా దోచుకుంటున్న వైనం

### ప్రభుత్వ ఆస్తులను కాపాడాలంటున్న ప్రజలు - ఏటా కోట్లాది రూపాయలు ఆర్జిస్తున్న దళారులు




ఓబులవారిపల్లి, మేజర్‌న్యూస్: మీరు ఎప్పుడైనా అనకొండ ను సినిమాలో చూసుంటారు. కానీ ఓబులవారిపల్లి మండలం కొస్తే కొండలను కూడా పిండి చేసి ఆ కొండలను కోట్లుగా మార్చుకుంటున్న అసలైన అనకొండలను చూడగలరు. మండలంలో ఉన్న భూములనే కాదు, కొండలను కూడా కొల్లగొట్టుతూ ఆ కొండలను మన్ను చేసుకొని మాయ చేస్తూ అడ్డదారిలో కోట్లాది రూపాయల గడుస్తున్నారు. మరి ఇంత అడ్డగోలుగా అక్రమ తవ్వకాలు రవాణాలు జరుగుతున్న మరి అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదో ఎవరికి అందుబాటుని విషయంగా మారింది. గతంలో ఓబులవారిపల్లి మండలంలో జరిగిన అవకతవకలు అన్నీ ఇన్ని కావు. మరి ప్రభుత్వం మారింది ఈ ఆగడాలు కూడా ఆగుతాయి అనుకుంటే ఆ పరిస్థితి ఏమాత్రం కనిపించడం లేదు. ప్రస్తుతం బొమ్మవరం రెమిడీ న్యూ విలేజ్ బీపీ రాచపల్లి గ్రామ పంచాయతీలో సర్వేనెంబర్ 834లో సుమారు 600 ఎకరాల విస్తీర్ణం భూమి ఉండేదని, పశువుల కాపరులు, పాడి రైతులు, నిత్యం పశువులను మేపుకుంటూ జీవనం కొనసాగిస్తుండేవారిని, కొంతమంది ఇప్పటికీ ఉన్న భూమి కాస్త కబ్జాదారుల కబంధ హస్తాల్లో చిక్కుకొని ఉందని మిగిలిన భూమిలో దళారులు ప్రభుత్వ ఖజానాకు గండి కొట్టి బెండుగుల రాయని వెలికి తీసి లక్షలాది రూపాయల లాభాన్ని ఆర్ధిస్తూ సొంత ఖజానా నింపుకుంతున్నారని, తమ దళారి సామ్రాజ్యాన్ని విస్తరించుకుంటున్నారని ఏటా కోట్లాది రూపాయలు సంపాదించుకుని పడగలెత్తుతున్నారని, గ్రామంలోకి దుమ్ము ధూళి నిండుకుని తీవ్రమైన ఇబ్బందులు అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నామని బీపీ రాచపల్లి గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గతంలో ఈ విషయమును ప్రభుత్వ అధికారులకు చేరవేసినప్పటికీ అంటి ముట్టినట్టు వ్యవహరించడం చూస్తూ ఉంటే విడ్డూరంగా ఉందని, ఇదేమని గ్రామస్తుల ప్రశ్నిస్తే గ్రామస్తులపై దౌర్జన్యానికి దిగుతూ గొడవలు సృష్టించడం, బెదిరింపు 2లో

## హౌసింగ్ నిర్మాణ పనులను నాణ్యతతో పూర్తిచేయాలి

### క్షేత్ర స్థాయి అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి



కడప, మేజర్‌న్యూస్: పేదల సొంతింటి కల సాకారం చేసే దిశగా.. హౌసింగ్ పథకంలో లబ్దిదారులకు ఎలాంటి పెండింగ్ లేకుండా గృహ నిర్మాణాలను నాణ్యతతో పూర్తి చేయాలని శివ శంకర్ లోతేటి అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్లోని తన ఛాంబర్ లో పేదలకు గృహ నిర్మాణ పథకంలో భాగంగా.. గృహ నిర్మాణాల ప్రక్రియలో పెండెన్సీపై జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి.. సంబందిత అధికారులు, కాంట్రాక్టర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... రాష్ట్ర చేపట్టిన పేదలందరికీ సొంతింటి కల సాకారం చేసే హౌసింగ్ పథకంలో భాగంగా.. జిల్లాలో ఇప్పటికే గృహాలు మంజూరై, ఇంటి నిర్మాణాల ప్రక్రియలో వెనుకబడిన ప్రాంతాల్లో త్వరిత గతిన నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. ప్రస్తుతం గృహ నిర్మాణాలు చేపడుతున్న కాంట్రాక్టర్లు నాణ్యతతో ఎలాంటి రాజీ లేకుండా పూర్తి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన ఇసుక పాలసీకికి లోబడి ఇసుకను సరఫరా చేయడం జరుగుతుందన్నారు. ఇసుక అవసరం ఉన్న లేఅవుట్లలో పనులు చేపడుతున్న కాంట్రాక్టర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఇసుకను సరఫరా చేస్తామని తెలిపారు. ప్రస్తుతం వివిధ దశల్లో జరుగుతున్న నిర్మాణ పనులను సంబందిత క్షేత్రస్థాయి అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ చేస్తూ.. త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. మెటీరియల్, లేబర్ కాంపోనెంట్, బిల్లుల పెండింగ్, ఇసుక, ఇనుము, నీరు, రోడ్లు తదితర అంశాలపై నేరుగా సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లతో సమీక్షించారు. ఎలాంటి సమస్యలు ఉన్నా తెలియజేయాలన్నారు. గృహ నిర్మణాలు జరుగుతున్న అన్ని లేఆవుట్లపై ప్రత్యేక దృష్టి సారించి.. గృహ నిర్మాణ లక్ష్యంలో జిల్లాను ప్రథమ స్థానంలో కొనసాగించాలన్నారు. పేదలకు హౌసింగ్ పథకంలో మున్సిపాలిటీలు, మండల స్థాయిలో నిర్దేశిత లక్ష్యాలను అధిగమించాలని, నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో హౌసింగ్ పీడి కృష్ణయ్య, డ్వామా ఇంచార్జి పీడి జోయల్ విజయ్ కుమార్, కడప నగర కమీషనర్ వై.ఓ. నందన్, అదనపు కమీషపు రాకేష్, మున్సిపల్ కమిషనర్లు, హౌసింగ్ ఏఈ లు, డిఈ లు, కాంట్రాక్టర్లు, శాండ్ రాయల్టీ ఇన్స్పెక్టర్ విమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

### పులివెందుల ప్రజలకు నేను అందుబాటులో ఉంటాలి

### ప్రజాధర్బార్లో బీటెక్ రవి



పులివెందుల మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పులివెందుల తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో బీటెక్ రవి ప్రజాదర్బార్ నిర్వహిం చాను. ఈ కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం పులివెందుల నియోజకవర్గంలోని ఆయా గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు తరలివచ్చి వారి సమస్యలు పరిష్కరించమని విన్నవించారు. ప్రతి ఒక్కరి విజ్ఞప్తిని పరిశీలిం చాను. సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని వీలైనంత త్వరగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి అనునిత్యం కృషి చేస్తానని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులో క్యాంపు కార్యాలయం

### మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



కడప కలెక్టరేట్ మేజర్‌న్యూస్ : జిల్లా ప్రజలకు అందుబాటులో ఉండేందుకు క్యాంపు కార్యాలయం ప్రారంభిస్తున్నట్లు రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆర్టీసీ రీజినల్ మేనేజర్ ఆఫీస్ వెనుక వైపున వున్న భవంతిలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి క్యాంపు కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడు తూ బస్సుల ఫిట్ మెంట్ ప్రొసీజర్ ప్రకారం కాలం చెల్లిన బస్సుల సర్వీసులను నిలిపివేసి, ఆ స్థానంలో కొత్త బస్సులను ఏర్పాటు చేయడం జరుగుతుంద న్నారు.రాబోయే కాలంలో ఏపీఎస్ఆర్టీసీని ప్రక్షాళన చేసి ప్రయాణికులకు నాణ్యమైన సేవల అందించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్ర రవాణా 4లో

## డిప్లొమా అందుకున్న శరత్ కుమార్




కడప సిటి, మేజర్‌న్యూస్: త్రోన్ఆఫ్ గ్రేస్ వారు మరస శరత్ కుమార్ కు డి.డి ఆర్డినేషన్‌గా హైదరాబాద్ లోని శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యా లయం ఎన్టీఆర్ ఆడిటోర్యంలో జరిగిన ప్రదానోత్సవంలో శరత్ కుమార్ డిప్లమా అందుకున్నారు ఈయన సిద్దవటం మండలం మాధవరం గ్రామానికి చెందిన వాడు ప్రస్తుతం ప్రకాశ్ లో ఉంటున్నారు దేవుని సేవలో వాడబడి నందున త్రోన్ ఆఫ్ గ్రేస్ వారు డిప్లొమా సర్టిఫికెట్ అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను అనేక పల్లె ప్రాంతాల్లో ఏసుక్రీస్తు సువార్త ప్రకటిస్తున్నట్లు తెలిపారు దేవుని కృపను బట్టి నాకు ఈ సర్టిఫికెట్ వచ్చిందని చెప్పారు దీంతో తనకు మరింత వాక్య పరిచర్య చేసేందుకు వీలు కలుగుతుందని చెప్పారు తనకు సర్టిఫికెట్ అందజేసిన సంస్థ ప్రెసిడెంట్ బిషప్ చింతా డేవిడ్ జాన్, సెక్రటరీ జీవరత్నం,సి జె నెల్సన్ లకు హృదయ పూర్వక వందనాలు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మిత్రులు, బంధువులు శరత్ కుమార్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## బద్వేలు ప్లే వుడ్ పరిశ్రమలో వికలాంగులకు నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించాలి



గోపవరం. మేజర్‌న్యూస్: బద్వేల్ ఏరియాలో దాదాపు 3 వేలకు పైగా వికలాంగులు ఉన్నారు ఇందులో 2000 మంది పైగా వికలాంగులు నిరుద్యోగులుగా ఉన్నారు ప్రభుత్వం నుండి ఉపాధి గాని ఉద్యోగ అవకాశాలు లేక ఇతర పనులు చేసుకోలేక చాలా ఇబ్బందులు పడే పరిస్థితి వచ్చింది ప్రభుత్వం తక్షణమే వికలాంగులకు ఉపాధి ఉద్యోగాలు కల్పించాలని వారు కోరారు బద్వేల్ పట్టణం రోజురోజుకు అభివృద్ధి అవుతున్న క్రమంలో వికలాంగులు ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్నట్టు ఉన్నారు . బద్వేలులో ప్లే వుడ్ పరిశ్రమ రాజకీయ ప్రలోభాలకు కారణమైపోయింది రాజకీయ నాయకుల ఆదేశాల మేరకు అక్కడ ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఇవ్వటం అనేది సరికాదన్నారు నిరుద్యోగులకు ఉపాధి కల్పించడంలో కంపెనీ పూర్తి బాధ్యతగా ఉండాలని అంతేగాని ఎవరికో రాజకీయ రేకమండేషన్లు ద్వారా ఉద్యోగాలు ఉపాధి ఇవ్వటం వారు ఖండించారు వికలాంగుల అర్హతను బట్టి వారి శక్తి సామర్థ్యాలను బట్టి వారికి ఉపాధి ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు లేని పక్షంలో వికలాంగులందరినీ ఏకం చేసి నిరుద్యోగుల వికలాంగుల విభాగం ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఇప్పటికే అనేక మందిని ఉన్నపలంగా తీసేస్తున్నారన్న వార్త చాలా బాధాకరం వేసిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు మాకు న్యాయమైన సమస్యకు పరిష్కారం చేయకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు ప్రెస్ మీట్ కార్యక్రమంలో పాల్గొన్న వ్యక్తులు ఇండ్ల ఓబులేసు రాష్ట్ర అధ్యక్షులు, బద్వేల్ ఏరియా అధ్యక్షులు గొడుగునూరు బాలరాజు, వికలాంగుల నిరుద్యోగుల విభాగం బద్వేల్ ఏరియా అధ్యక్షులు సత్యం, బి కోడు మండల కన్వీనర్ మోహన్ రెడ్డి, బి మఠం మండల కన్వీనర్ మునీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఓబులవారిపల్లిలో అనకొండలు

(మొదటి పేజీ తరువాయి)

చర్యలకు పాల్పడుతున్నారని బీపీ రాచపల్లి గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి ప్రభుత్వాస్తులను స్వయానా ప్రభుత్వమే రాయిని వెలికి తీసి నిర్ణయత రేటుతో విక్రమించడం ద్వారా ప్రభుత్వానికి ఆదాయం చేకూరుతుందని, దళారుల దోపిడీని అరికట్టవచ్చని పలువురు ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మొత్తానికి కొండలని పిండి చేస్తున్న అధికారులకు మాత్రం ఆ ఊసే పట్టడం లేదు.

## ఎస్.ఎస్.ఎల్.వి - డి3 విజయవంతం

**ఇస్రో శాస్త్రవేత్తలను అభినందించిన ఆర్‌సిడిఎస్ అధ్యక్షులు యర్రపురెడ్డి సురేంద్రరెడ్డి**



పులివెందుల మేజర్‌న్యూస్ : శ్రీహరి కోట రాకెట్ ప్రయోగ కేంద్రం నుంచి ఇస్రో నేడు నిర్వహించిన ఎస్.ఎస్.ఎల్.వి – డి3 ప్రయోగం విజయవంతం అయ్యింది. దీనిపై రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు యర్రపురెడ్డి సురేంద్రరెడ్డి స్పందించారు. ఎస్.ఎస్.ఎల్.వి – డి3 ప్రయోగం సఫలం కావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేస్తూ ఇస్రో శాస్త్రవేత్తలను అభినందించారు. అభివృద్ధి చెందిన దేశాల సరసన భారతదేశ అంతరిక్ష పరిశోధన సామర్థ్యాలను నిలబెట్టడంలో ఇస్రో శాస్త్రవేత్తల కృషి ఎనలేనిదని ఆయన కొనియాడారు. భవిష్యత్ లో ఇస్రో చేపట్టే అన్ని ప్రయోగాలు సఫలం కావాలని ఆర్ సి డి ఎస్ మహిళా అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి కాలవ నేషనల్ కన్వీనర్ వెంగళరెడ్డి మరియు గౌరవ సలహాదారులు పురుషోత్తం రెడ్డి మరియు రాష్ట్ర కోశాధికారి శివ నాగి రెడ్డి ఆకాంక్షించారు.

## ఉమ్మడి వనరుల ఆవశ్యకత పై సమావేశం

**ప్రతి గ్రామ పంచాయతీకి ఉమ్మడి పశుగ్రాస భూమి**



తొండూరు మేజర్ న్యూస్ : తొండూరు మండల స్థాయి ఉమ్మడి వనరుల అభివృద్ధి సమితి సమావేశం మండల స్థాయి ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉమ్మడి వనరుల ఆవశ్యకత గురించి ముఖ్యంగా చర్చించడం జరిగింది ఈ సమావేశంలో తొండూరు మండలం లైవ్ స్టాక్ అసిస్టెంట్ కే. ఖాదర్ బాబు మాట్లాడుతూ ప్రతి గ్రామపంచాయతీకి ఉమ్మడి పశుగ్రాస భూమి ఆవశ్యకత గురించి చెప్పి పశుగ్రాసం పెంపొందించడానికి గ్రామస్తుల సహకారంతో రైతులను గ్రూపుగా చేసి వాటిలో బహువార్షిక గడ్డిని పెంచి ఆ గడ్డిని గ్రూపులో సభ్యులుగా ఉన్న రైతులు వాడుకునేటట్లు చేయొచ్చని సలహా ఇచ్చారు. ఇంకా కొన్ని రకాల చెట్లు అనగా అవిస సుబాబులు మొదలగునవి సాగు చేయడం ద్వారా పశువులకు నీడ మరియు పశుగ్రాసం లభించును అని తెలియజేశారు. అదే విధంగా ఎఫ్ ఈ ఎస్ సంస్థ క్లస్టర్ కోఆర్డినేటర్ జి.లావణ్య మాట్లాడుతూ ఈ ఉమ్మడి భూమిని మండల స్థాయి నిషేధాజ్ఞల పుస్తకంలో ఎక్కించి ఉపాధి హామీ పథకం ద్వారా నీటి కుంటలు, మొక్కలు నాటితే చాలా ఉపయోగపడుతుందని చెప్పడం జరిగింది. ఈ సమావేశంలో ఏపీవో యం. లావణ్య కుమారి పాల్గొన్నారు.

## ప్రతిభా వంతులకు పూర్వ విద్యార్థి ప్రోత్సాహ బహుమతులు



సింహాద్రిపురం మేజర్‌న్యూస్ : సింహాద్రిపురం మండలం అంకాలమ్మ గూడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పాఠశాల పూర్వ విద్యార్థులు మనోహర్ రెడ్డి,మహేశ్వర్ రెడ్డి, గంగిరెడ్డి, ఆనంద్ రెడ్డి, రాము లు నగదు ప్రోత్సాహ బహుమతులు అందజేశారు. ఈ ఏడాది 10 వ తరగతి లో 500 మార్కులు పై బడిన 16 మంది విద్యార్థులకు 1000 రూపాయలు చొప్పున, 550 మార్కులు పై బడిన 2 విద్యార్థిని లకు 5000 రూపాయలు చొప్పున ప్రోత్సాహ బహుమతులు పూర్వ విద్యార్థి మనోహర్ రెడ్డి, శ్రీ అంకాలమ్మ దేవస్థానం కమిటీ చైర్మన్ అశోక్ రెడ్డి ల చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు భాస్కర్, ఉపాధ్యాయనురాలు శ్రీదేవి, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యాన్సీ డ్రెస్ పోటీల్లో శ్లోకా విద్యార్థుల ప్రతిభ

**కరస్పాండెంట్ బండి నవనీశ్వర్ రెడ్డి**



వేంపల్లె మేజర్‌న్యూస్: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఫ్యాన్సీ డ్రెస్ పోటీల్లో శ్లోకా స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచినట్లు కరస్పాండెంట్ బండి నవనీశ్వర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. స్థానిక ఎంపిడిఓ సభాభవనంలో ఎంపిడిఓ దివిజ సంపతి ఆధ్వర్యంలో జరిగిన స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలతో మండలంలోని ఆయా పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఫ్యాన్సీ డ్రెస్ పోటీల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులు ఈ పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు క్లీనస్ చేసుకున్నట్లు తెలిపారు. ఎంపిడిఓ చేతుల మీదుగా మెమెంటో, సర్టిఫికెట్లు పొందారన్నారు. విద్యార్థుల్లో దాగివున్న ప్రతిభను గుర్తించి వారిని ఉన్నత స్థానాల్లో నిలపడమే లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రమేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## చర్చి ఆస్తుల పరిరక్షణకు సంపూర్ణ మద్దతు

**ఆస్తులు అమ్మే హక్కు బిషప్ ఐజాక్ వరప్రసాద్ కు లేదు**

**శాప్ మాజీ డైరెక్టర్ డేనియల్ ప్రదీప్ కుమార్**



కడప సిటి మేజర్ న్యూస్: రాయలసీమ అధ్యక్ష మండల సిఎస్ ఐ టి ఏ ఆస్తుల పరిరక్షణకు తన సంపూర్ణ మద్దతు ఉంటుందని, ఆస్తులు అమ్మడం, లీజుకు ఇవ్వడం లాంటి హక్కులు బిషప్ ఐజాక్ వరప్రసాద్‌కు ఏ మాత్రం లేదని శాప్ మాజీ డైరెక్టర్ డేనియల్ ప్రదీప్ కుమార్ అన్నారు గురువారం స్థానిక కడప వైఎస్సార్ ప్రెస్ క్లబ్ లో జమ్మలమ డుగు కాంబెల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ అగస్టీన్ అధ్యక్షతన సిఎస్ ఐటిఏ ఆస్తుల పై అసలైన అవగాహన సదస్సు నిర్వహించారు ఈసందర్భంగా డేనియల్ ప్రదీప్ మాట్లాడుతూ ఇప్పటికే అనేక ఆరోపణలతో ఐజాక్ వరప్రసాద్ బిషప్ హోదా ను కోల్పోయారని చెప్పారు చర్చి ఆస్తుల రక్షణకోసం ఆయనను బిషప్‌గా నియమించారే తప్ప ఏది పడితే అది అమ్ముకోవడానికి కాదని మండిపడ్డారు త్వరలో చర్చీలకు మంచి రోజులు వస్తాయని ఆశాభావం వ్యక్తంచేశారు. ప్రస్తుతం తక్కువ మందితో పోరాటం మొదలైందని ఇది రాయలసీమ మొత్తం వ్యాప్తి చెందుతుందని చెప్పారు. ఈ విషయం లో జిల్లా కలెక్టర్, ఎస్పీలు స్పందించి సమస్యను పరిష్కారించాలని కోరారు.లేక పోతే ముఖ్య మంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,గవర్నర్ దృష్టికి కూడా తీసుకెళ్తామని చెప్పారు కమలాపురం పాస్టర్ ఐక్యత రావు మాట్లాడుతూ ఐజాక్ వరప్రసాద్ కుటుంబ సభ్యులు లబ్ది పొందేందుకు బిషప్ గా ఆయనను నియమించ లేదని చెప్పారు ఆస్తులను కాపాడ వలసిన బిషప్ అమ్ముకోవడం తగదన్నారు చర్చి ఆస్తులు విద్య, వైద్యం ఆరోగ్య అంశాలకే వినియోగించాలే తప్ప లీజుకు ఇవ్వడం అమ్మడం నేరమని చెప్పారు ఆస్తులు అన్యాక్రాంతం అయినప్పుడు అడిగే హక్కు రాయలసీమ లోని నాలుగు జిల్లాల క్రైస్తవులకు ఉందని చెప్పారు అనంతరం ప్రజా సంఘాల జేఏసీ నేతలు కారు ఆంజనేయులు, జెవి రమణ లు మాట్లాడుతూ ఏ మతమైనా,ఏ సంఘమైనా ఏ కుల మైనా సమస్యల్లో ఉన్నప్పుడు భారత పౌరులుగా ఆ సమస్యలను పరిష్కరించాల్సిన హక్కు, బాధ్యత తమకు ఉందని చెప్పారు సదస్సు కు అధ్యక్షతన వహించిన డాక్టర్ అగస్టీన్ మాటాడుతూ గతంలో రాయలసీమ అధ్యక్ష మండలం సస్యశ్యామలంగా ఉండేదని కొంత మంది స్వార్థం వల్ల చర్చిల ఆస్తులు నిర్వీర్యం అవుతున్నాయని దీంతో విద్యా, వైద్య సేవల్లో వెనుక బడి ఉన్నామని ఆవేదన వ్యక్తంచేశారు బండి రవికుమార్ మాట్లాడుతూ ఆస్తులను రక్షించే వరకు తమ పోరాటం కొనసాగుతుందని చెప్పారు ఈ సమావేశంలో అడ్వకేట్ అమీన్ పీరా, జేఏసీ నేతలు అవ్వారు మల్లికార్జున, ప్రతాప్ రెడ్డి, కైపు రామాంజనేయులు, ప్రభాకర్, శ్రీ కృష్ణ దేవరాయలు, రమణ,కడప, ప్రొద్దుటూరు, మైదుకూరు జమ్మల మడుగు ప్రాంతాల సిఎస్ ఐ చర్చి పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# నిమ్మనపల్లె ఎస్ఐకి అవార్డు



నిమ్మనపల్లె మేజర్ న్యూస్: నిమ్మనపల్లె ఎస్ఐ లోకేష్ రెడ్డి అవార్డు, ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన ఆయనకు అవార్డులను ప్రదానం చేశారు. అన్నమయ్య జిల్లా రాయచోటిలో రవాణా శాఖ మంత్రి మండిపల్లి ప్రసాద్ రెడ్డి, ఎస్పీ విద్యాసాగర్ నాయుడు చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు.

# మిట్స్ కళాశాల ఆధ్వర్యంలో ఘనంగా వరలక్ష్మీ వ్రతం



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) ఆధ్వర్యంలో స్థానిక రెడ్డెప్ప నాయుడు కాలనీలో వర లక్ష్మి వ్రతాన్ని పురస్కరించుకొని లక్ష్మి పూజను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి పట్టణంలోని ప్రముఖులు మరియు మహిళలు అమ్మవారిని దర్శించుకొని అమ్మవారిని స్మరించు కోవడం జరిగింది.ముఖ్య అతిథులుగా హాజరైన కళాశాల కరెస్పాండంట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి,ఎమ్మెల్యే షాజహాన్ బాషాలు మాట్లాడుతూ శ్రావణ మాసంలో చాలా మంది హిందు వుల ఇళ్లన్నీ దేవాలయాలుగా మారిపోతాయని,ఈ నెలలో శ్రావణ శుక్రవారం రోజున వరలక్ష్మీ వ్రతం ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు.అష్టలక్ష్ముల్లో వరాలిచ్చే తల్లి వరలక్ష్మీని శ్రావణ శుక్రవారం రోజున ప్రత్యేకంగా ప్రతి ఒక్కరు పూజిస్తారని ఆయన అన్నారు.పేద,ధనిక తారతమ్యం లేకుండా ఎవరికి వారు వారి శక్తి కొలది అత్యంత భక్తి శ్రద్ధలతో వరలక్ష్మి అమ్మవారిని పూజించి, వ్రతాన్ని ఆచరించి ఈ నోమును నోచుకుంటారని,వరలక్ష్మీదేవి అష్టైశ్వర్య,భోగ భాగ్యాలను,సకల శుభాలను,ఆయురారోగ్యాలను ప్రతి ఒక్కరికి ఇవ్వాలని ఈ సందర్బంగా నేను కోరుతున్నానని ఆయనన్నారు.ఈ కార్యక్రమం లో తంబళ్ల పల్లి టిడిపి ఇన్చార్జ్ దాసిరిపల్లి జైచంద్ర రెడ్డి, ద్వారకానాథ్, ప్రెసిడెంట్, ఆర్ఆర్ఆర్ ఎడ్యుకేషనల్ అకాడమీ,టిడిపి సీనియర్ నాయకులు మార్పురి సుధాకర్ నాయుడు,చల్లపల్లె నరసింహ రెడ్డి, విద్యాసాగర్ పాల్గొన్నారు.

# టిడిపి అగ్ర నాయకులను కలిసిన దొంతు శివయ్య



పుల్లంపేట, మేజర్ న్యూస్ టీడీపీ రాష్ట్ర కార్యాలయం మంగళగిరి నందు టీడీపీ రాష్ట్రా అధ్య క్షులు పల్లా శ్రీనివాసరావుని పుల్లంపేట మండల టీడీపీ నాయకులు రైల్వే కోడూరు నియోజక వర్గం పద్మాశాలి సంఘం అధ్య క్షులు దొంతు శివయ్య మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియ జేశారు. రైల్వే కోడూరు నియోజకవర్గం గురించి టీడీపీ ఇంచార్జి రూపానంద్ రెడ్డి నియో జకవర్గంలో ప్రతి మండలములో ప్రతిరోజు ప్రజలతో కలిసి ప్రజలు భాధలను పరిష్కార మార్గం చూపుతూ ప్రజల సుఖ సంతోషాలలో భాగమై వున్నారనీ, టీడీపీ రాష్ట్ర యువనాయకులు ముక్కా సాయి వికాస్‌రెడ్డి నియోజక వర్గంలో ప్రజలకు అందుబాటలో వుంటూ ప్రజలకు ఆరోగ్యం శుభ్రత, పరిశుభ్రత విషయములో ఎప్పటికి అప్పుడు అధికరులు దృష్టికి తీసుకెళ్లి పరిష్క రిస్తున్నారని, విరితోపాటు రైల్వేకోడూరు శాసనసభ్యులు ఆరవ శ్రీధర్ కూడా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి అప్పటికప్పుడు సమస్యలు పరిష్కరి స్తున్నారని, మన ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు టీడీపీని నియోజకవర్గంలో భలోపేతం చేయుచున్నారు అని ఆయన తెలియజేశారు. పార్టీ ఆఫీస్ నందు ముఖ్యనాయకు టిడిజనార్దన్‌రావు, వర్ల రామయ్య, వికలాంగుల సంఘం రాష్ట్ర నాయకులు బోనుగుంట్ల కోటేశ్వరావులను మర్యాద పూర్వకంగా కలవడం జరిగిందని ఆయన తెలిపారు.

# సమాజంలో పాత్రికేయుల సేవలు వెలకట్టలేనివి

### – చైతన్య సంస్థ వ్యవస్థాపకులు ఎంపీ ఆనందన్ కితాబు



మదనపల్లె టౌన్, మేజర్ న్యూస్ : సమాజ శ్రేయస్సు కోసం పాత్రికేయులు అందిస్తున్న సేవలు మూల్యమైనవని చైతన్య సేవా సంస్థ వ్యవస్థాపకులు ఎంపీ ఆనందన్ కితాబునిచ్చారు. గురువారం రాత్రి చైతన్య సంస్థ చిన్నారుల సమక్షంలో కురుక్షేత్రం దినపత్రిక పాత్రికే యుడు నక్కింటి రవీంద్ర జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.ఇందులో భాగంగా కేక్ కట్ చేసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆనందన్ మాట్లాడుతూ ఎటువంటి లాభాపేక్ష లేకుండా సమాజ శ్రేయస్సు కోసం అహర్నిశలు శ్రమిస్తున్న పాత్రికేయులకు కృతజ్ఞతలు తెలిపారు. సమాజ సేవలోను తమదైన పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు.అనంతరం రవీంద్ర మాట్లాడుతూ చైతన్య సర్వీస్ సొసైటీ చిన్నారుల సమక్షంలో పుట్టినరోజు జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఎంతోమంది చిన్నారులకు సేవలు అందిస్తున్న చైతన్య సంస్థ నిర్వాహకులకు ధన్యవాదాలు తెలిపారు.అనంతరం చిన్నారులకు స్నాక్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో చైతన్య సర్వీస్ సొసైటీ మేనేజింగ్ డైరెక్టర్ ఆనంద కృష్ణ చరణ్,ప్రిన్సిపాల్ కవితా రాణి చైతన్య సంస్థ ఉపాధ్యాయులు, చిన్నారులు, రవీంద్ర కుటుంబ సభ్యులు లక్ష్మీదేవి, జ్ఞాపిక, జస్వంత్, నరేష్ పాల్గొన్నారు.

# పేదవిద్యార్థులకు కనకదాస చారిటబుల్ ట్రస్ట్ చేయూత

### వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ పరంధామ గౌడ్ వెల్లడి



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని 6 మంది నిరుపేద పారా మెడికల్ విద్యార్థులకు కనకదాస చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఒక్కొక్కరికి రూ.10 వేలు స్కాలర్షిప్స్ ట్రస్ట్ వ్యస్థాపక చైర్మన్ డాక్టర్ పరందామ గౌడ్ అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యకు పేదరికం అడ్డు రాకూడదని,పేద విద్యార్థులకు మా ట్రస్ట్ ఎల్లప్పుడూ సహాయ, సహకా రాలు అందిస్తుందని వెల్లడించారు. విద్యార్థులు తమకు అందివచ్చిన అవకా శాలను చక్కగా సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.తమ ట్రస్టు ద్వారా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తు న్నా మని, భవిష్యత్తులో వీటిని మరింత విస్తృతం చేయడమే లక్ష్యంగా ముం దుకు సాగుతున్నామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జి.వి. రమణ, వెంకప్పకోట మాజీ సర్పంచ్ శ్రీనివాసలు, ట్రస్ట్ కో-ఆర్డినేటర్ రామాంజ నేయులు,నాగరాజు విద్యార్థులు వారి తల్లితండ్రులు పాల్గొన్నారు.

# బాలికల చట్టాలపై అవగాహన



రైల్వే కోడూరు మేజర్ న్యూస్ రైల్వే కోడూరు మండలంలోని ఎస్టీ మినీ గురుకులం పాఠశాల నందు పాలల సంరక్షణ అధికారి రామ లక్ష్మి బాలికల చట్టాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వ హించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికల సంరక్షణ గురించి భేటీ బచావో భేటీ బడావో మిషన్ శక్తి కార్యక్రమాలపై అవగాహన కల్పించడం కిషోర్ బాలికల ప్రతి బాలిక అవగాహన కలిగి ఉండాలని సూచించారు బాలికలపై జరుగుతున్న అత్యా చారాలను ప్రభుత్వం కల్పించిన చట్టాలను ఉపయోగించుకుని 1098 మరియు 112 టోల్ ఫ్రీ నెంబర్‌కు తెలియజేసి రక్షణ కూడా పొందవచ్చు అని అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ శిరీష, మహిళా పోలీస్ కృష్ణవేణి, ఏఎన్ఎంలు ఆశ, కార్యకర్తల పాల్గొన్నారు.

# నూతన సబ్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు



ఒంటిమిట్ట మేజర్ న్యూస్ మండల కేంద్రమైన ఒంటిమిట్ట పోలీస్ స్టేషన్ కార్యాలయంలో శుక్రవారం శివప్రసాద్ సబ్ ఇన్‌స్పె క్టర్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టడం జరిగింది. ఈ మేరకు ఆయన అధికారికంగా మొదటి సంతకం చేసి బాధ్యతలు నిర్వర్తించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ కోదండ రామస్వామి సన్నిధిన సబ్ ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తించడంపై సంతోషం వ్యక్తం చేశారు. తన బాధ్యతలు నిష్పక్షపాతంగా నిర్వహిస్తారన్నారు. మండల ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి ప్రజా సమస్యలు ఉంటే క్షేత్రస్థాయికి తీసుకుపోయి అనది కాలంలో పరిష్కారం అయ్యే విధంగా ప్రయాణం సాగిస్తానన్నారు. ట్రాఫిక్ సమస్యలపై ప్రత్యేక దృష్టి ఉంటుందన్నారు. మండలంలో అసాంఘిక చర్యలకు పాల్పడేవారు ఎవరైనా ఉంటే జాగ్రత్తగా ఉండాలని అటువంటి వాటి జోలికి పోయి తమ జీవి తాలను నాశనం చేసుకోవద్దన్నారు. ప్రభుత్వపరంగా తగు చర్యలు ఉంటయన్నారు. మండలంలో సమస్యలు ఉంటే తెలియ జేయవచ్చన్నారు. పోలీసు వారి సహాయ సహకారాలు మండల ప్రజలకు ఎల్లప్పటికీ ఉంటాయన్నారు.

# భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతం



సూర్య : పెద్దమండ్యం : మండలంలోను, గ్రామీణ ప్రాంతాలలో మహిళ లు భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతాన్ని నిర్వహించారు. శ్రావణమాసం రెండవ శుక్రవారం కావడంతో వరలక్ష్మీ వ్రతాన్ని చేపట్టడం ఆనవాయితీగా వస్తోంది అందులో భాగంగా మహిళలు ఉదయాన్నే పలు రకాల పిండి వంటలు, పండ్లు అమ్మవారికి నైవేద్యంగా సమర్పించి, అమ్మవారిని ఆభరణాలతో వివిధ రకాల పూలతో అలంకరించి నూతన వస్త్రాలను, ఆభరణాలను అమ్మవారి ముందు ఉంచి వ్రతాన్ని ఆచరిస్తారు.వ్రతం పూర్తికాగానే ముత్తైదువలను పిలిచి కాళ్లకు పారాణి రాసి తాంబూలాలు సమర్పిస్తారు. ఈ విధంగా మహిళలు వ్రతాన్ని ఆచరిస్తారు.

# అన్నక్యాంటీన్ల పునఃప్రారంభమైన వేళ వెల్లివిరిసిన ఆనందం



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా,మదనపల్లి పట్టణంలో అన్నక్యాంటీన్ల పునఃప్రారంభమైన వేళ అటు ప్రజలు,ఇటు పార్టీ శ్రేణుల్లో ఆనం దం వెల్లివిరిసిందని మదనపల్లె నియోజక వర్గం తెలుగుదేశం పార్టీ పరిశీలకులు, స్టేట్ సెక్రటరీ గాజుల శివరాం ప్రతాప్, 20వ వార్డు కౌన్సిలర్ తులసి,టిడిపి సీనియర్ నాయకులు రామకృష్ణ ఆచారిలు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం పట్టణంలోని దినసరి సంత,టమోటో మార్కెట్ యార్డ్ నందు రెండు అన్న క్యాంటీన్లను ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఘనంగా ప్రారంభించారు. ఈ కార్య క్రమానికి హాజరైన శివరాం ప్రతాప్,తులసి రామకృష్ణలు మాట్లాడుతూ పట్టణ ప్రాంతాల్లోని నిరుపేదలు, రైతులు, కార్మికుల ఆకలిని తీర్చాలని ఉద్దేశంతో సీఎం నారా చంద్రబాబు నాయుడు అన్న క్యాంటీన్లకు శ్రీకారం చుట్టారన్నారు. ఈ క్యాంటీన్ల ద్వారా కేవలం రూ.5లకే ఉదయం టిఫిన్, మధ్యాహ్నం, రాత్రి వేళల్లో రుచికరమైన భోజనం అందిస్తారని స్పష్టం చేశారు.2019లో అప్పటి సీఎం జగన్ మోహన్ రెడ్డి అన్నా క్యాంటీన్లకు స్వస్తి పలికి పేదల పొట్ట కొట్టారని,2024లో తిరిగి సీఎం చంద్రబాబు నాయుడు అన్నా క్యాంటీన్లను పునరుద్ధరించి పేద ప్రజల ఆకలి తీరుస్తున్నారని కొని యాడారు. ఇది దేశ చరిత్రలోనే ఒక వినూత్నమైన పథకమని కితాబు నిచ్చారు. ఇక ఎమ్మెల్యే షాజ హాన్ బాషా నేతృత్వంలో మదనపల్లి అన్న క్యాంటీన్లలో ప్రజలకు రుచికరమైన భోజనం అందిస్తామని వారు స్పష్టం చేశారు.

# ఘనంగా శ్రీ చక్ర సహిత మహాలక్ష్మి అమ్మవారి వేడుకలు



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : పులివెందుల పట్టణంలోని ముద్దనూరు రోడ్డు కొత్త ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న శ్రీ చక్ర సహిత మహాలక్ష్మి అమ్మవారి దేవాలయంలో వరలక్ష్మీ వ్రత వేడుకలను ఆలయ నిర్వహణ తూగుట్ల రామచంద్రారెడ్డి, తూగుట్ల మధు సూదన్ రెడ్డి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. శుక్రవారం తెల్లవారుజాము నుంచే అమ్మవారికి అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక అలంకరణతో పూజలు నిర్వహించారు అర్చకులు మహా సంప్రోక్షణ, శ్రీ చక్ర ప్రతిష్ట, మహా పూర్ణాహుతి హెూమ గుండం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు మాస పౌర్ణమి కి ముందు వచ్చే రెండో శుక్రవారం లక్ష్మీదేవి వేడుకలు జరుపుకోవడ ముఆనవాయితీ ఇందులో భాగంగా శుక్రవారం శ్రీ చక్ర సరిత అమ్మవారి దేవస్థానములో నిర్వహించిన పూజా కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు మహిళలకు కుంకుమ,గాజులు, పూలు అందజేశారు అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.



# బద్వేలు పట్టణ నూతన అభివృద్ధి కమిటీ ఎన్నిక



గోపవరం, మేజర్‌న్యూస్: శుక్రవారం బద్వేలు పట్టణంలో నానబాల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గానుగపెంట హనుమంతరావు అధ్యక్షతన పట్టణ మేధావులు సమావేశమై బద్వేలు పట్టణంలోని ప్రజల మౌలిక సదుపాయాలను గురించి చర్చించి,నూతన బద్వేలు అభివృద్ధి కమిటీని హాజరైన ఈ క్రింది సభ్యులను ఏకగ్రీవంగా ఆమోదించి ఎన్నుకొన్నారు.అధ్యక్షులుగా నానబాల వెంకటేశ్వర్లు, కార్యదర్శిగా బద్వేల్ గురుమూర్తి, గౌరవాధ్యక్షులుగా గానుగ పెంట హనుమంతరావు సలహాదారుగా షేక్ మహబూబ్ సాహెబ్, అసోషియేట్ అధ్యక్షులుగా పెద్దిరెడ్డి సతీష్ రెడ్డి,వర్కింగ్ అధ్యక్షులుగా కె .వి సుబ్బారావు, ఉపాధ్యక్షులుగా పి .శ్రీనివాసుల్ రెడ్డి,ఎస్.అబ్దుల్ సత్తార్, సంయుక్త కార్యదర్శులుగా మారెళ్ళ శ్రీనివాసులు, యూత్ కన్వీనర్ గా పి.వి సుధాకర్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా కె.సురేంద్ర, లీగల్ అడ్వైజర్ గా మురళి, మీడియా ఇన్చార్జిగా సి. వెంకటసుబ్బయ్య, కార్యవర్గ సభ్యులుగా బి.సి బాలయ్య, కె.బి రసూల్లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా హనుమంతరావు మాట్లాడుతూ బద్వేలు పట్టణ ప్రజలకు మౌలిక సదుపాయాలన్నీ అందునట్లు కృషి చేయాలని పట్టణంలోని ప్రజలందరూ అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.సతీష్ రెడ్డి మాట్లాడుతూ బద్వేల్ పట్టణంలో చెట్లను నరికి వేయడం వల్ల పర్యావరణ సమతుల్యం దెబ్బతిన్నదని, పట్టణములో నా వంతుగా 10,000 చెట్లను నాటడానికి బాధ్యత తీసుకుంటానని అన్నారు . నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు నానబాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బద్వేలు పట్టణంలో ఇంటి పన్నులు, నీటి పన్నులు పెరుగుతున్నాయే గాని ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనలో మున్సిపాలిటీ పాలకమండలి నిర్లక్ష్యం వహిస్తున్నదని పట్టణంలోని రోడ్ల, నీటి, డ్రైనేజీ, పారిశుధ్య సమస్యలను పరిష్కరించడానికి బద్వేల్ పట్టణ అభివృద్ధి కమిటీ తీవ్రంగా కృషి చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో చిన్న,రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# శాంతిభద్రతలను కాపాడమే నా ధ్యేయం

## లింగాల మండల ఎస్సై మధుసూదన్ రావు



లింగాల మేజర్‌న్యూస్:లింగాల మండల నూతన ఎస్సైగా బి. మధు సూదన్ రావు శుక్రవారం పదవి బాధ్యతలు చేపట్టారు.ఎస్సై మాట్లాడుతూ సాంఘిక కార్యక్రమాలపై ఉక్కు పాదం మోపి శాంతి భద్రతలను కాపాడేందుకు కృషి చేస్తానన్నారు. అలాగే ఎక్కడైనా జూదం, అక్రమ మద్యం రేస్ డ్రైవింగ్, గ్రామాలలో కక్షలు పెంచుకోవడం, కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. లింగాల మండల ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండి తన వంతు కృషి చేస్తానని మా బి. మధుసూదన్ రావు అన్నారు.ఆయన కడప జిల్లా ఒంటిమిట్ట పోలీస్ స్టేషన్లో ఎస్సైగా పనిచేశారు. సాధారణ బదిలీల్లో భాగంగా లింగాల ఎస్సైగావచ్చారు.

# ఉత్తమ జూనియర్ లైన్ మెన్‌గా ప్రశంసా పత్రం



కలసపాడు మేజర్‌న్యూస్: కలసపాడు మండలంలో స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా వాడవాడలా స్వాతంత్ర దినోత్సవ వేడుకలను జరుపుకుంటున్న సందర్భంగా కలసపాడు మండలంలోని చెన్నుపల్లె పరిధిలోని ట్రాన్స్ కో జూనియర్ లైన్మెన్ గా విధులు నిర్వహిస్తూన్న గురుస్వామికి కడప జిల్లా స్థాయిలో బెస్ట్ జూనియర్ లైన్మెన్ గా ఎంపికైన జూనియర్ లైన్ మెన్ కు జిల్లా అధికారుల చేతుల మీదుగా గురువారం నాడు జిల్లాలో విధులు నిర్వర్తిస్తు న్న జూనియర్ లైన్ మెన్ గురుస్వామి ని స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ల సబ్ డివిజన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చిన్న స్వామి నాయక్ పలువురు అధికారులు హర్షం వ్యక్తం చేశారు.

# అగస్త్యేశ్వర స్వామి దేవస్థానంలో సామూహిక వరలక్ష్మి వ్రతం



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ స్థానిక పట్టణ నడిబొడ్డున వెలసిన శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవస్థానంలో శుక్రవారం శ్రావణ 2వ శుక్రవారం సందర్భంగా సామూహిక వరలక్ష్మి వ్రతం నిర్వహించారు. ఈ సందర్భంగా దాదాపు 108 మంది ముత్తైదులతో ఈ వ్రతం నిర్వహించారు. భక్తాదులు వచ్చి స్వామి అమ్మవార్లను దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కొత్తమిద్దె రఘురామిరెడ్డి, పాలక మండలి సభ్యులు, ముఖ్య అర్చకులు మహేశ్వర శర్మ, అర్చకులు, వేదపాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజలకు అందుబాటులో క్యాంపు కార్యాలయం

(మొదటి పేజీ తరువాయి)

వ్యవస్థ ద్వారా మరిన్ని ఆర్టీసీ బస్సులను కొనుగోలు చేసి ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా చూస్తామన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయాన్ని కూడా అతి త్వరలో అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందన్నారు. ఈనెల 21వ తేదీన జరుగు ముఖ్యమంత్రి రివ్యూ మీటింగ్ లో రవాణా శాఖకు సంబంధించి పలు కీలక నిర్ణయాలు తీసుకుంటామని తెలిపారుఅంతకు ముందు క్యాంపు కార్యాల యంలో వేద పండితులు పూజ నిర్వహిం చారు. అనంతరం పూజారులు మంత్రికి ఆశీర్వచనాలు అందించా రు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఆర్.ఎం గోపాల్ రెడ్డి, ఆర్టీసీ సిబ్బంది, ఇతర అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీ లు ఆధ్యాత్మిక అలవర్చుకోవాలి

## భారతమ్మ




జమ్మలమడుగు మేజర్‌న్యూస్: స్త్రీ లందరు ఆద్యాత్మిక అలవర్చుకోవాలని సియస్ఐ మహిళా విభాగం అధ్యక్షురాలు భారతమ్మ అన్నారు. ఎస్తేర్ క్లస్టర్ సమావేశంలో బాగంగా శుక్రవారం స్థానిక సియస్ఐ క్రైస్ట్ టౌన్ చర్చిలో 25 చర్చిలకు సంభందించిన 1000 మంది స్త్రీలతో ఓ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సియస్ఐ రాయలసీమ డయాసిస్ బిషప్ సతీమణి భారతమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారతమ్మ మాట్లాడుతూ ఈ సమావేశం ముఖ్య ఉద్దేశం గ్రామీణ ప్రాంతాల స్త్రీలలో ఐక్యత ఆధ్యాత్మిక భావం పెంచాలనేది ప్రధాన ఉద్దేశ్యం అన్నారు. ముఖ్యంగా ప్రతి ఒక్కరు యేసుక్రీస్తు ప్రభువు ను నమ్మి, ఆయన చూపించిన శాంతి మార్గంలో జీవించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డయాసిస్ కార్యదర్శి రెవ. సొలొమోన్ బాబు, రెవ.జయకుమార్ బాబు,రెవ దీనా జనార్ధన్ బాబు, రెవ డెనియల్ బాబు, సుసీలమ్మ, నయోమీ, తదితరులు పాల్గొన్నారు

# మలినేనిపట్నం రామాలయానికి రూ.2 లక్షలు విరాళం



అట్లూరు, మేజర్‌న్యూస్: అట్లూరు మండల పరిధిలోని కుంభగిరి గ్రామపంచాయతి, ఎస్ వెంకటాపురం మలినేనిపట్నం కాలనీలో సీతారామచంద్ర స్వామి దేవస్థానానికి స్థానిక టిడిపి నాయకుడు పాలకొండు రాజశేఖర్ రెడ్డి ఆలయ నిర్మాణానికి రెండు లక్షల రూపాయలు విరాళాన్ని రామాలయ దేవస్థాన ఆలయ కమిటీ సభ్యులకు చెక్కును అందజేశారు ఈ సందర్భంగా మలినేనిపట్నం గ్రామస్తులు ఆలయ కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా సన్మానించి హర్షం వ్యక్తం చేశారు అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి ఇంకా నగదు కావాలని ఆలయ నిర్మాణం అసంపూర్ణంగా ఉందని ఈ డబ్బుతో ఆలయ నిర్మాణ పనులు మొదలుపెట్టి చేస్తామని ఇంకా ఎవరైనా దాతలు ముందుకు వచ్చి ఆలయ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని గ్రామ ప్రజలు, రామాలయ కమిటీ సభ్యులు కోరారు ఈ కార్యక్రమంలో జెసిబి సుబ్బారెడ్డి,గంపల మునెయ్య, వరికుంట గోపాల్ ,కొండూరు వేణుగోపాల్, గంపల పెద్ద ఎల్లయ్య, పప్పయ్య తదితరులు పాల్గొన్నారు

# నేను సైతం... మీకు అండగా...

### వడ్డెరుల కులస్తులను ప్రభుత్వం అదుకుంటుంది

### వడ్డెరలకు మున్సిపల్ చైర్మన్ పదవి ఇచ్చిన ఘనత మాదే

### వడ్డెర విద్యావంతుల వేదిక సదస్సులో మంత్రి మండిపల్లి హామీ



రాయచోటి,మేజర్ న్యూస్ : కష్ట జీవులైన వడ్డెరుల హక్కుల సాధనకు నేను సైతం మీకు అండగా ఉంటానని వారి హక్కులకు ఎలాంటి భంగం కలగకుండా చూసుకుంటానని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖమంత్రి మండిపల్లి రాంప్రసాద రెడ్డి అన్నారు. శుక్రవారం నాడు మదనపల్లె మార్గంలోని అజయ్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన ఏపీ ఒడ్డెర విద్యావంతుల చైతన్య సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వడ్డెర కులస్తులకు అన్ని విధాల అండగా ఉంటూ వారి హక్కులను తప్పక అమలు చేస్తుందన్నారు. వడ్డెరులు అన్ని రంగాల్లో వెనుక బడి ఉన్న మాట వాస్తవమని వారిని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లడానికి తెలుగుదేశం ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. రాయచోటిలో మొట్టమొదటిగా వడ్డెరలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించడంలో తమ కుటుంబం ముందు వరుసలో ఉందని గుర్తు చేశారు. రాయచోటి మునిసిపాలిటీ మొట్ట మొదటి



చైర్మన్‌గా వడ్డెర కులానికి చెందిన దేరంగుల వీరభద్రయ్యను చేసిన ఘనత తమ కుటుంబానికి దక్కుతుందని ఆయన గుర్తు చేశారు. 90శాతానికి పైగా వడ్డరులందరూ తనకు ఓటు వేశారని నా గెలుపులో వారు భాగస్వాములు అయినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. వడ్డెరులకు దక్కాల్సిన క్వారీలు పెత్తందారుల చేతుల్లో ఉండిపోయాయని, వడ్డెరులు ఆ క్వారీలలోనికి వెళ్లి తమ పని చేసుకోవాలని సూచించారు. ఎవ్వరైన అడ్డువస్తే నాకు తెలపాలని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం విద్యావంతుల వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు లీగల్ అడ్వైజర్ ఈశ్వర్ మాట్లాడుతూ రాష్ట్రంలో దాదాపు 50 లక్షల జనాభా ఉన్న వడ్డెరులలో 80 శాతం మంది అన్ని రకాల నిర్మాణాలలో వెలకట్టలేని శ్రమ చేస్తున్నప్పటికి వడ్డెర కులస్తుడు లేకపోవడం బాధకరమన్నారు. కార్యక్రమానికి విద్య వంతులు వేదిక నాయకుడు కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో విద్యావంతుల వేదిక గౌరవఅధ్య క్షులు దేరంగుల రమణయ్య, పెమ్మాడపల్లి సర్పంచ్ వాసు, న్యాయవాది నాగముని, కోటకొండ రవి, వడ్డెర విద్యావంతుల వేదిక రాష్ట్ర కన్వీనర్ చంద్రశేఖర్ పధాన కార్యదర్శి మారుతి శంకర్, జీవానందం, ఉపాధ్యక్షులు, చల్లా రెడ్డయ్య కుంచపు రెడ్డయ్య, బండల శీను, విజయనగరం రామకృష్ణ, నూలివీడు నాగేశ్వరరావు, శివప్రసాద్, విడగొట్టు నాగేశ్వర రావు, దుద్యాల శంకర్, హరినాథ్ దేవరాజ్, ఎల్ఐసి చిన్నప్ప, వివిధ మండలాల నుంచి విచ్చేసిన వడ్డెర విద్యావంతులు పెద్దలు పాల్గొన్నారు. అనంతరం వడ్డెర కులసంఘ పెద్దలు మంత్రి రాంప్రసాద్ రెడ్డిని గజమాలతో ఘనంగా సన్మానించారు.

# పీలేరు సర్పంచ్ పదవితో ఆడుకుంటున్న వైసిపి నాయకులు

పీలేరు మేజర్ న్యూస్ అన్న మయ్య జిల్లా నియోజకవర్గ కేంద్ర మైన పీలేరు పట్టణ సర్పంచ్ పదవి తో వైసీపీ నాయకులు ఆడుకుంటు న్నారు. నిన్నటి వరకు సర్పంచ్ గా ఉన్న షేక్ జినత్ షఫీని తొలగించి ఇది వారలో సర్పంచ్‌గా ఉన్న హబిబ్ భాష శుక్రవారం పంచాయ తీ కార్యాలయంలో సర్పంచ్ సీటులో కూర్చున్నారు. ఇతనికి కొంత మంది వార్డు సభ్యులు వర్తాసు పలికారు. ఈ విషయంగా హాబిబ్ భాషను వివరణ కోరగా ఎంపీ మిథున్ రెడ్డి మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆదేశాను సారం తాను సర్పంచ్‌గా బాధ్యతలు తీసు కున్నాని తెలిపారు . సర్పంచ్ షేక్ జీనత్ షఫీని వివరణ కోరగా ఎంపీ గాని, మాజీ మంత్రి గాని తనకు ఒక్క మాట కూడా చెప్పలేదని శుక్రవారం ఉదయం కార్యాలయంలో నేను వేయిం చిన కుర్చీలన్నీ తీసివేసి ఆయన వేరే కుర్చీలు తెచ్చి వేసుకున్నారని తెలిపారు. 1952 నుండి ఇప్పటివరకు 13 మంది సర్పంచులు ఉన్నారని అందులో మైనారిటీ వర్గానికి చెందిన మహిళా సర్పంచ్ నేను ఒక్కదానినే అని వైసిపి నాయకులు ఉన్న ఫలానా నన్ను తొలగించడం శోచనీయఅని ఆమె ఆవేదన వ్యక్త పరిచారు. ఇది ఇలా ఉండగా మూడు సంవత్సరాల మునుపు జరిగినా పంచాయతీ ఎన్నికలలో సర్పంచ్ పదవికి వీరిద్దరూ పోటీ పడ్డారు వైసీపీ నాయకులు జోక్యం చేసుకొని చెరి రెండున్నర సంవ త్సరాలుగా ఉండేటట్టుగా మౌఖిక ఒప్పందం కుదుర్చుకున్నారు. ఆ మేరకే హబీబ్ భాషా తొలుత సర్పం చిగా బాధ్యతలు తీసుకున్నారు గడువు తీరిన తర్వాత షేక్ జీనత్ షఫీ సర్పంచ్ గా బాధ్యతలు తీసుకున్నారు. ఇప్పుడు ఉన్న ఫలానా హబీబ్ భాషా సర్పంచ్ సీటులో కూర్చోవడం విడ్డూరంగా ఉన్నది. గత మూడున్నర సంవత్సరాల పాలనలో సుమారు మూడు కోట్ల రూపాయలు సర్పంచ్ హబీబ్ భాష ఉప సర్పంచ్‌గా ఉన్న జీనత్ షఫీతో పాటు ముగ్గురు కార్యదర్శులు నిధులు దుర్వినియోగం చేసినట్లు ఆడిట్ అధికారులు తేల్చి చెప్పారు. ఈ మేరకు 5 మందికి షో కాజ్ నోటీసులు జారీ చేసిన విషయం పాఠకులకు తెలిసింది. పంచాయతీకి చెల్లించాల్సిన డబ్బు విషయం వదిలేసి సర్పంచ్ కుర్చీ కోసం వెంపర్లాడుతున్నందున అందరూ ఆశ్చర్యపోతున్నారు.

# ఉద్యోగులు బదిలీలపై సర్వత్ర చర్చ

### సిపిఓను బెదిరిస్తున్న నాయకులు

### పారదర్శకంగానే బదిలీలు అంటున్న అధికారులు



ఓబులవారిపల్లి మేజర్ న్యూస్: ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన మంగంపేట ఏపీఎండిసి పరిధిలో ఇటీవల కొన్ని బదిలీలు జరిగాయి అంటే సంస్థలో పనిచేస్తున్న కొందరి ప్రవర్తన రీత్యా సరిలేదన్న అభి యోగాలతో ఆరోపణలతో అక్కడ పనిచేసిన ఉద్యోగులను కొంతమం దిని వేరే సెక్షన్లకు బదిలీ చేశారు ఇదంతా ఒక తంతయితే అన్ని విధాల చట్టం ప్రకారం పారదర్శకంగా బదిలీలు చేశామని అధికారులు వాదన అలా ఉంటే కొంతమంది యూనియన్ నాయ కులు దళితులకు అన్యాయం జరుగుతుందని ఉద్దేశంతో సిపిఐ ఉద్దేశ పూర్వ కంగా బదిలీలు చేస్తున్నారని సిపిఓతో వాగ్వాదా నికి దిగుతూ బెదిరింపులు బెదిరిస్తున్నట్లు విమర్శలు ఉన్నాయి ఏది ఏమైనా పారదర్శకంగా విధులు చేపట్టాలని ఏ ఒక్కరికి అనుకూలంగా లేనని నేను న్యాయబద్ధంగా చట్టబద్ధంగా విధులు చేపట్టిస్తూ ఉద్యోగం నియమకాల్లో పార దర్శకంగానే పనిచేస్తున్నామన్నారు. ఏది ఏమైనా ఓ యూనియన్ 2019లోను గతంలో జరిగిన ప్రభుత్వంలో ఇంతవరకు 79మందికి యూనియన్ తరపున ఉద్యోగాలు కల్పించారని ఇల్లు భూములు కోల్పోయి ఇబ్బందులు ఎదుర్కొంటున్న స్థానికులు నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేవని గ్రామస్తులు గగ్గోలు పెడుతుంటే ఎంతవరకు మాకు ఎవరు సహకరించలేదని గతంలో వైసీపీ ప్రభుత్వంలో పుంగనూరు మదనపల్లి చిత్తూరు పీలేరు రాయ చోటి ప్రాంతాల నుంచి దాదాపు 250 పైచిలుకు ఉద్యోగ అవకా శాలు ఏపీ ఎండిసి సంస్థలు నియామకాలు జరిగాయని స్థానికులు మాత్రం మొండి చేయి చూపుతూ ఇతర ప్రాంతాల వారికి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారని విమర్శలు రేకెత్తిస్తున్నాయి ఇప్పటికైనా సంబంధిత కూటమి ప్రభుత్వం ప్రక్షా ళన చేపట్టి స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు 2014 సంవత్సరంలో మాజీ ఎండి శాలరీ మిత్ర హయాంలో 14 మందిని సస్పెండ్ చేస్తే తిరిగి వారి పైన చర్యలు తీసుకోకుండా విధులు నిర్వహిస్తూ నేటికీ పెత్త నం ఇస్తున్నారని సర్వత్రావిమర్శలు గుర్తిస్తున్నాయి ఇప్పటికైనా చిలికిచిలికి ఏపి ఎండిసిలో గాలివానగా మారి వరప్రసాలు రాకుండా సంబంధిత ఉన్నత అధికారులు ప్రక్షాళన చేపట్టి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలకు రూ. 12 లక్షలతో సిమెంట్ రహదారి



ఓబులవారిపల్లి మేజర్ న్యూస్: ఓబులవారిపల్లి ప్రజలకు మౌలిక వసతుల కల్పనకోసం కృషి చేయనున్నామని అందులో భాగంగా నేడు చిన్న ఓరంపాడు లోని జూనియర్ కళాశాలలో సిమెంట్ రహదారి నిర్మాణం పూర్తి చేసామని రైల్వే కోడూరు నియోజకవర్గ టిడిపి పార్టీ ఇంచార్జి ముక్కా రూపానందరెడ్డి పేర్కొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామానికి రహదా రుల నిర్మాణంకోసం సమగ్ర ప్రణాళికను సిద్ధం చేశామని త్వరలో పనులు మొదలు పెట్టడానికి తగు ఏర్పాట్లను చేస్తున్నామని అన్నారు జూనియర్ కళా శాలలో తరగతి గదుల కొరత ఉందని రెండు గదుల నిర్మాణం చేయించాలని కళాశాల ఉపాధ్యాయులు కొరగా రెండు కాదు మూడు తరగతి గదుల నిర్మాణం చేయిస్తానని హామీ ఇచ్చారు అడిగినవి మంజూరు చేయడమే కష్టంగా వున్నారోజుల్లో ఇంకా ఎక్కువగా నిర్మాణం చేయిస్తానని చెప్పిన రూపానందరెడ్డికి ప్రిన్సిపాల్ విద్యార్థులు అధ్యాపక సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ఉపాధ్యాయులు ప్రిన్సిపాల్ హరిత పిడి శారద క్లర్క్ శివ ప్రసాద్ సర్పంచ్ గద్దె పెంచలయ్య జడ్పిటిసి లక్ష్మీ నరసయ్య నాగ శివ శంకర్ రెడ్డి పయ్యావుల కోటేశ్వర్ నాయుడు గజేంద్రనాయుడు గద్దె రమేష్ బాబు జల్లి రాజేష్ మరియు ఎన్డీఏ కూటమి ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బి. కొత్తకోట తహసీల్దార్ బాధ్యతలు స్వీకరణ



బి. కొత్తకోట, మేజర్ న్యూస్ : బి. కొత్తకోట తహసీల్దార్‌గా బి. శ్రీధర్ రావు శుక్రవారం బాధ్యతలను స్వీకరించారు. ఇక్కడ తహసీల్దార్‌గా పని చేస్తున్న పుణ్యవతి కడప జిల్లాకు బదిలీ అయ్యారు. పెనగలూరు తహసీల్దార్‌గా పని చేస్తున్న శ్రీధర్ రావు ఇక్కడ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానన్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కు రెవెన్యూ సిబ్బంది ఘన స్వాగతం పలికారు.

# చమర్తిని సన్మానించిన ఆర్.జె.వెంకటేష్



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : పట్టణంలో అన్న క్యాంటీన్ల పరిశీలనకు విచ్చేసిన అన్నమయ్య జిల్లా టిడిపి అధ్య క్షులు చమర్తి జగన్మోహన్ రాజును రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆర్.జే. వెంకటేష్ మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి తీసుకురావడానికి చమర్తి జగన్మోహన్ రాజు ఎంతో సమర్ధవంతంగా పనిచేశారని కితాబు నిచ్చారు. ఆయన నేతృత్వంలో జిల్లాలో టిడిపి బలమైన శక్తిగా ఎదిగిందన్నారు. పార్టీ గెలుపు కోసం కష్టపడి పనిచేసిన నాయకులు, కార్యకర్తలకు నామినేటెడ్ పోస్టులలో ప్రాధాన్యత కల్పించాలని విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు.ఇందుకు చమర్తి జగన్మోహన్ రాజు స్పందిస్తూ పార్టీ కోసం పనిచేసిన వారికి అధిక ప్రాధాన్యతనిస్తా మన్నారు. ఎమ్మెల్యే షాజహాన్ బాషాతో కలిసి మదనపల్లి నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయాలని సూచించారన్నారు.

# నేడు విద్యుత్‌కి అంతరాయం

రాజంపేట, మేజర్ న్యూస్ రాజంపేట సబ్ డివిజన్ పరిధిలోని 33/11 కేవీ లైన్స్‌కు సమీపంలో ఉన్న చెట్లు తొలగించే కార్యక్రమం మరియు సబ్ స్టేషన్ నందు మరమత్తులు కారణంగా 33/11 కేవీ బ్రాహ్మణ పల్లి, యస్ అర్ పాలెం, ఆకేపాడు, కట్టకిందపల్లి, హెచ్ చెర్లోపల్లి, తాళ్ళపాక, వత్తలూరు, కొండపల్లి, బావికాడపల్లి సబ్ స్టేషన్ మరియు వీటి పరిది లో ఉన్న పరిసర గ్రామీణ ప్రాంతాలలో 'విద్యుత్ సరఫరా' ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిలిపి వేయబడుననీ, కనుక వినియోగదారులు విద్యుత్ సంస్థకు సహకరించ వలసినదిగా డిఈఈ సురేంద్రనాథ్ తెలియజేశారు.

# బిజెపి విద్వేష రాజకీయాలను ప్రతిఘటిద్దాం

## సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర




కడప ఏడురోడ్ల మేజర్‌న్యూస్: బిజెపి విద్వేష, కుల మత, రాజకీయాలను, కార్పొరేట్ అజెండాను నిలువరించేందుకు సైద్ధాంతిక నిరంతర పోరాటాలను ఉధృతం చేయాలని, జిల్లా సమగ్ర అభివృద్ధికి ఉద్యమించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర పేర్కొన్నారు. శుక్రవారం సిపిఐ జిల్లా కార్యాలయంలో నగర కార్యవర్గ సమావేశం జరిగింది ఈ సందర్భంగా చంద్ర మాట్లాడుతూ సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో బిజెపి విఫలమైందని, అయినా దేశంలో బీజేపీ ప్రభుత్వం దుందుడుకుగా ప్రజాస్వామ్య రాహిత్యంగా పనిచేయడం కొనసాగిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. వామపక్ష, ప్రజాస్వామ్య పార్టీలను మైనార్టీలను లక్ష్యంగా చేసుకొని బిజెపి ఆర్ఎస్ఎస్ పనిచేస్తున్నదన్నారు. మన దేశ సెక్యులర్, ప్రజాస్వామ్య వ్యవస్థను, రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు నిరంతర పోరాటాలు కొనసాగించాలన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి రామయ్య, ఎల్ నాగ సుబ్బారెడ్డి, వీరశేఖర్, సిపిఐ నగర కార్యదర్శి ఎన్.వెంకట శివ,సిపిఐ నగర సహాయ కార్యదర్శిలు కేసీ బాదుల్లా, మద్దిలేటి, నగర కార్యవర్గ సభ్యులు జి. వేణుగోపాల్, నాగరాజు, బ్రహ్మం, మల్లికార్జున, లింగన్న, శంకర్ నాయక్, భాగ్యలక్ష్మి, ఆర్ బాబు, యేసు రత్నం, సుబ్బరాయుడు, మునయ్య, ఈశ్వరయ్య, ఆచారమ్మ, నరసమ్మ, శివ నాగేంద్ర, రాహుల్, వలరాజు, పకీరప్ప, అరుణ్ తదితరులు పాల్గొన్నారు

# వేంపల్లె ఎస్సైగా తిరుపాల్ నాయక్ బాధ్యతలు



వేంపల్లె మేజర్‌న్యూస్: వేంపల్లె పోలీసు స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్‌గా తిరుపాల్ నాయక్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. అసాంఘిక కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటామని, సమస్యలుంటే పోలీసుల దృష్టికి తీసుకురావాలన్నారు. అలాగే ప్రజలు, సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయ్ సేవలు మరువలేనివి

## ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి



జమ్మలమడుగు రూరల్, మేజర్ న్యూస్: మాజీ ప్రధాని భారతరత్న అటల్ బిహారీ వాజ్పేయి, వర్ధంతి సందర్భంగా బిజెపి కార్యాలయంలో జమ్మలమడుగు బిజెపి ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పెయ్ సేవలు మరువలేనివి ఆయన భారతదేశానికి ఎనలేని సేవలు అందించారు. 1994లో ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు అందుకున్నారు ఈయన 1924లో మధ్యప్రదేశ్లోని గ్వాలియర్ లో జన్మించారు. 14వ లోక్సభ ముగిసే వరకు ఈయన ప్రాతినిత్యం వహించారు. 2015లో భారతరత్న అవార్డును అందుకున్నారు. కాంగ్రెస్ ఇతర ప్రభుత్వమైన మొరార్జీ దేశాయ్ గవర్నమెంట్‌లో విదేశీ వ్యవహారాల శాఖ మంత్రిగా పనిచేసే తన సత్తాచాటుకున్నారు.

# ఘనంగా వరలక్ష్మీ వ్రత పూజ కార్యక్రమం



తొండూరు మేజర్‌న్యూస్ : శ్రావణమాసం శుక్లపక్షంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారాన్ని వరలక్ష్మీ వ్రతంగా జరుపుకోవడం ఒక హిందూ ఆచారం. తొండూరు పాటిమీద రామాలయం లో అర్చకులు నాగరాజు స్వామి వరలక్ష్మీ వ్రతంను శుక్రవారం నిర్వహించారు. వరలక్ష్మీ వ్రతానికి పెద్ద సంఖ్యలో భక్తులు పోటెత్తారు. హిందూ మతం ప్రకారం ఈ పండగ విశిష్టమైనది. వరాలు యిచ్చే దేవతగా వరలక్ష్మీ దేవిని కొలుస్తారు. ఈ పూజలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ,కర్ణాటక రాష్ట్రాల్లో అధికంగా స్త్రీలు కొలుస్తారు. ఈ పండగను ముఖ్యంగా వివాహమైన మహిళలు నిర్వహిస్తారు. ఈ రోజున దేవతను పూజిస్తే అష్టలక్ష్మీ పూజలకు సమానం అనే నమ్మకంతో కుటుంబ సభ్యులు కూడా పాలుపంచుకుంటారు. ఈ దేవతను పూజిస్తే అష్టైశ్వర్యాలు అయిన సంపద, భూమి,శిక్షణ,ప్రేమ,కీర్తి,శాంతి, సంతోషం,శక్తి వంటివి లభిస్తాయని ప్రగాఢ విశ్వాసం. ఈ కార్యక్రమంలో భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

# నూతన ఎస్ ఐని కలిసిన విద్యార్థి సంఘం నాయకులు



రాజుపాళెం,మేజర్ న్యూస్: మండల కేంద్రమైన రాజుపాళెం పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన వెంకటరమణను శుక్రవారం రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు జగన్ మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందించి సన్మానం చేశారు. విద్యార్థుల సమస్యలపై నిఘా ఉంచి ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు ఏదైనా సమస్యపై పోలీస్ స్టేషన్ కు వచ్చినప్పుడు విద్యార్థులకు న్యాయం జరిగేటట్లు చూడాలని ఎస్ఐకి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ ఓ నాయకులు ప్రసాద్, లింగమయ్య, ఓబులేష్ తదితరులు పాల్గొన్నారు.

# వేణుగోపాలస్వామి విగ్రహ ప్రతిష్ఠ ఏర్పాట్లకు సర్వం సిద్ధం



సింహాద్రిపురం మేజర్‌న్యూస్ : సింహాద్రిపురంలో శ్రీ వేణుగోపాలస్వామి విగ్రహ ప్రతిష్ఠ మూడు రోజులపాటు జరుగు పూజ కార్యక్రమాలకు ఏర్పాటు సిద్ధం అయ్యయని ఆలయ నిర్వహకులు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు తెలియజేస్తూఆలయ పునర్నిర్మాణంలో భాగంగా ఎండోమెంట్ ద్వారా రూ కోటి దాతల నుంచి వివిధ రూపాల్లో రూ50 లక్షలతో ఆలయ నిర్మాణం చేపట్టారు. 17 శనివారం గోపూజ వాస్తు హోమం 18 ఆదివారం ధ్వజ స్తంభం ప్రతిష్ఠ స్వామివారి గ్రామోత్సవం సందర్భంగా చెక్క భజనలు 19 ఆదివారం ఉదయం 4.43 గంటలకు యంత్ర ప్రతిష్ఠ స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠ మధ్యాహ్నం 12 గంటల నుంచి అన్న దాన కార్యక్రమం జరగ నున్నది అని నిర్వకులు తెలిపారు. ఈ మూడు రోజుల కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయ వంతం చే యాలని నిర్వ కులు కోరారు.

# అట్లూరు నూతన ఎస్సైగా బి.రామకృష్ణ బాధ్యతలు స్వీకరణ




అట్లూరు, మేజర్‌న్యూస్: అట్లూరు మండల పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా బి.రామకృష్ణ శుక్రవారం పదవి బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు మండలంలో ఎక్కడైనా కూడా అసాంఘిక కార్యక్రమాలు, జూదం , అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు నేరాలను అదుపులో ఉంచడానికి తన వంతు కృషి చేస్తానని ఎవరైనా చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు అనంతరం పోలీసు సిబ్బంది నూతన ఎస్సై కి శుభాకాంక్షలు తెలిపారు ఇక్కడ పనిచేస్తున్న ఎస్సై కేసిరాజు బికోదూరు మండలం పోలీస్ స్టేషన్‌కు బదిలీపై వెళ్లారు

# అట్లూరు నూతన ఎస్సైని కలిసిన పాలకొండు రాజశేఖర్ రెడ్డి



అట్లూరు, మేజర్ న్యూస్: అట్లూరు మండల పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా బి.రామక్రిష్ణ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా ఎస్సైను కుంభగిరి పంచాయతీకి చెందిన కువైట్ ఎన్నారై టిడిపి నాయకుడు పాలకొండు రాజశేఖర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలని ఎస్సై ను కోరారు ఈ కార్యక్రమంలో నాగం సుబ్బారెడ్డి , వరకు రాముడు, కొండూరు వేణుగోపాల్ , కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# నేడు వైద్య సేవల నిలిపివేత

## ఐఎంఏ అధ్యక్షులు జీవిజి మహేష్

ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ 17 వ తేదీన వైద్య సేవలు నిలిపివేస్తున్నామని ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ జీవిజి మహేష్, కార్యదర్శి హరీష్ కుమార్, కోశాధికారి సల్మాభాను ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. కోల్ కత్త ఆర్.జీ.కర్ ప్రభుత్వ కళాశాల ఆసుపత్రిలో ఆగస్టు 9వ తేదీ రాత్రి డ్యూటీలో ఉన్న మహిళా వైద్యురాలిపై అమానుషంగా సామూహిక అత్యాచారం చేసి పాశవికంగా హత్య చేసిన కేసులో సత్వర న్యాయం డిమాండ్ చేస్తూ, దానికి వ్యతిరేకంగా నిరసనలు తెలుపుతున్న ఆర్ జి కర్ వైద్య కళాశాల ఆసుపత్రి విద్యార్థులు, వైద్యులపై ఆగస్టు 14వ తేదీ రాత్రి రౌడీమూకల దాడులను నిరసిస్తూ జాతీయ ఐఎంఏ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐఎంఏ శాఖలు 17వ తేదీన 24 గంటలపాటు వైద్య సేవలు నిలిపివేయాలని పిలుపునివ్వడం జరిగిందని, అందులో భాగంగా ప్రొద్దుటూరు ఐఎంఏ కూడా శనివారం ఉదయం నుంచి ఆదివారం ఉదయం వరకు పట్టణంలోని అన్ని ప్రైవేటు ఆసుపత్రులలో, అత్యవసర సేవలు మినహాయించి, ఓపిడి సేవలు, అత్యవసరం కాని శస్త్ర చికిత్సలు పూర్తిస్థాయిలో నిలిపివేయడం జరుగుతుందని వివరించారు. ప్రత్యేక కోర్టు ఏర్పాటు చేసి,సిబిఐ ఆధ్వర్యంలో త్వరితగతిన నేర పరిశోధన పూర్తి చేసి,నేరానికి పాల్పడిన వారిపై కఠిన శిక్షలు పడేలా చూడాలని,ఆసుపత్రులలో డ్యూటీలో ఉన్న వైద్యులకు, వైద్య సిబ్బందికి తగిన రక్షణ కల్పించే వ్యవస్థను ఏర్పాటు చేయాలని, ప్రత్యేక రక్షణ చట్టాలు కేంద్ర స్థాయిలో తీసుకురావాలని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న వైద్య సిబ్బంది రక్షణ చట్టాన్ని సవరించి కఠిన తరం చేయాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. ఈ నిరసన తర్వాత ప్రభుత్వాలు తీసుకునే చర్యలను బట్టి తదుపరి కార్యాచరణ ప్రకటించడం జరుగుతుందని, తమ డిమాండ్లు సాధించేవరకు ఈ ఉద్యమాన్ని ఆపేది లేదని, అవసరమైతే మరింత తీవ్రతరం చేస్తామని, వృత్తి నిర్వహణలో రక్షణ కల్పించమని అడుగుతున్న తమ న్యాయమైన డిమాండ్లకు ప్రజలు,ప్రజా సంఘాలు, అన్ని రాజకీయ పక్షాలు మద్దతు ఇవ్వాలని కోరారు.

# వక్ఫ్ బోర్డు అమెండ్‌మెంట్ బిల్లుతో చిక్కులు

## - వక్స్ ఆస్తులు అన్యాక్రాంతమయ్యే ప్రమాదం
## - మదనపల్లి వైకాపా ఇంచార్జ్ నిస్సార్ అహమ్మద్ ఆందోళన



మదనపల్లె,మేజర్ న్యూస్ : వక్ఫ్ బోర్డు అమెండ్మెంట్ బిల్లు -2024లో లొసుగులు ఉద్దేశ్యం ఏమిటని మదనపల్లి వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ నిస్సార్ అహమ్మద్ ప్రశ్నించారు.శుక్రవారం స్థానిక బెంగుళూరు రోడ్డులో తమ స్వగృహం నందు ఏర్పాటు చేసిన సమా వేశంలో ఆయన మాట్లాడుతూ వక్ఫ్ అనేది దైవకార్యాల కోసం ప్రారంభమైందని,ఇది అమ్మడానికి,కొనడానికి అవకాశం ఉండదని,దీని ద్వారా వచ్చే ఆదాయం పేదల అభివృద్ధి కోసం ఖర్చు చేస్తారని గుర్తు చేశారు. వక్ఫ్ భూములు ఏపీతోపాటు దేశ వ్యాప్తంగాను ప్రపంచ వ్యాప్తంగాను ఉన్నాయని వివరించారు. తచాలామంది దాతలు తమ ఆస్తులను వక్ఫ్‌కు అనుసంధానం చేసి పేదల సంక్షేమానికి అభివృద్ధికి,తోడ్పడుతున్నారని వెల్లడించారు. దేశవ్యాప్తంగా 9.20లక్షల ఎకరాల భూమి వక్ఫ్‌కు ఉందన్నారు. ఈ భూమికి ప్రభుత్వానికి సంబంధం లేదని,దాతలు దానంగా ఇచ్చిన భూమి అని చెప్పారు.ఇండియాలో 8.70లక్షల ఆస్తులు ఉన్నాయన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో 66 వేల ఎకరాలు ఆస్తులు ఉన్నాయని వివరించారు.అందులో 30 వేల ఎకరాల భూములు అన్యాక్రాంతమయ్యాయని,అందులో 25 వేల ఎకరాలు కర్నూలులో ఉందన్నారు.వక్ఫ్ బోర్డ్ భూములు నేడు కబ్జాల బారిన పడి అన్యాక్రాంతం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.1954లో జవహర్లాల్ నెహ్రూ అమెండ్మెంట్ తీసుకువచ్చారని,1995లో పీవీ నరసింహారావు మరో అమెండ్మెంట్ తీసుకు వచ్చారని,ఇప్పుడు ఎన్డీఏ గవర్నమెంట్ మరో అమైన్మెంట్ తీసుకు రావడాన్ని ఆహ్వానిస్తున్నామన్నారు. ఇందులో 40అంశాలపైన అభ్యంత రాలు ఉన్నాయన్నారు.గతంలో వక్ఫ్ ఆస్తులపైన వివాదం వస్తే వక్ఫ్ ట్రిబ్యునల్ కు లేదా కోర్టుకు వెళ్ళి పరిష్కరించుకోవడం జరిగేదని గుర్తు చేశారు.వక్ఫ్ బోర్డు అమెండ్మెంట్ బిల్ 2024 లొసుగులు ఉద్దేశ్యం ఏమిటిని సందేహం వ్యక్తం చేశారు. భూ వివాదాలపై జిల్లా కలెక్టర్లకు అధికారాలు కట్టబెట్టడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ,అధికారంలో వున్న ప్రభుత్వానికి అనుకూలంగా పనిచేస్తారని పేర్కొన్నారు.దీనివల్ల వక్స్ ఆస్తులకు భద్రత కొరవడు తుందని అన్యాక్రాంత మయ్యే అవకాశం అధికంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు గుండ్లూరు రఫీక్ అహ్మద్,సలీం, నూర్ మోదీన్ ఖాన్,యూసిస్,యునస్,కొత్తిండ్లు హబీబ్ పాల్గొన్నారు.

# గొప్పమనసు చాటుకున్న విష్ణు జ్యువెల్లరీస్ అధినేత

## - అన్న క్యాంటీన్లకు రూ.50 వేలు విరాళం



మదనపల్లె రూరల్, మేజర్ న్యూస్ : ఏపీలో అన్న క్యాంటీన్లు పునః ప్రారంభం కావడంతో నిరుపేదలల్లో ఆనందం వెల్లివిరిసింది. ఈ నేపథ్యం లో మదనపల్లె పట్టణంలోని విష్ణు జ్యువెల్లరీస్ నిర్వాహకులు అనిల్,విష్ణు వారి కుటుంబ సభ్యులు శుక్రవారం ఎమ్మెల్యే షాజహాన్ బాషాకు రూ.50 వేల చెక్కును విరాళంగా అందజేశారు.ఈ సందర్భంగా అనిల్, విష్ణు మాట్లా డుతూ పేదల ఆకలి తీర్చాలనే ఉద్దేశ్యంతో సీఎం నారా చంద్రబాబు నాయుడు అన్న క్యాంటీన్ల పథకానికి శ్రీకారం చుట్టారన్నారు. అన్న క్యాంటీన్ల ద్వారా పేదలకు కేవలం రూ.5లకే మంచి భోజనం లభిస్తోందన్నారు. ఈ బృహత్కర కార్యక్రమంలో తాము భాగస్వాములు కావడం ఆనందంగా ఉందన్నారు. ఇక మదనపల్లి పట్టణంలోని రెండు అన్న క్యాంటీన్లు ఎమ్మెల్యే షాజహాన్ బాషా నేతృత్వంలో దిగ్విజయంగా నిర్వహించడం జరుగుతుందని ఒఖుతీ

# బి. కొత్తకోట తహసీల్దార్ బాధ్యతలు స్వీకరణ



బి. కొత్తకోట, మేజర్ న్యూస్ : బి. కొత్తకోట తహసీల్దార్‌గా బి. శ్రీధర్ రావు శుక్రవారం బాధ్యతలను స్వీకరించారు. ఇక్కడ తహసీ ల్దార్‌గా పని చేస్తున్న పుణ్య వతి కడప జిల్లాకు బదిలీ అయ్యారు. పెనగలూరు తహసీల్దార్‌గా పని చేస్తున్న శ్రీధర్ రావు ఇక్కడ బాధ్యత లు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ అందు బాటులో ఉంటానన్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కు రెవెన్యూ సిబ్బంది ఘన స్వాగతం పలికారు.

# రైల్వే కోడూరు రూరల్ సీఐగా వెంకటేశ్వర్లు



రైల్వే కోడూరు మేజర్ న్యూస్ రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబుల వారి పల్లి, చిట్వేలి మండలాలకు చెందిన శుక్రవారం పి.వెంకటేశ్వర్లు బాధ్య తలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు మండలాల్లో అసాంఘిక కార్యక్రమాలపై ఉక్కు పాదము మోపుతామని ఆయన అన్నారు. గంజాయి పేకాట జూదం మానుకోవాలని అన్నారు. ఇక్కడ పనిచేస్తున్న సిఐ సురేంద్రనాథ్ రెడ్డి విఆర్‌కు బదిలీ అయినట్లు తెలిసింది.

# పట్టణ సీఐగా యల్లమరాజు బాధ్యతలు



రాజంపేట మేజర్ న్యూస్: అన్నమయ్య జిల్లా రాజంపేట పట్టణ సిఐగా యల్లమ రాజు శుక్ర వారం బాధ్యతలు చేపట్టారు. ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా ఆయన రాజంపేట పట్టణ సిఐగా బాధ్యతలు చేపట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పట్టణంలో శాంతియుత వాతావరణం ట్రాఫిక్, నియంత్రణ, నేరాలను అరి కట్టేందుకు కృషి చేస్తానని రాజంపేట పట్టణంలో ఆకతాయిల ఆగడాలు మట్టు పెడతామన్నారు. మహిళలపై వేధింపులు, అసాంఘిక శక్తుల చర్యలను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని ఆయన తెలియజేశారు.

# పేద,మధ్యతరగతి ప్రజలకు వరంగా అన్న క్యాంటీన్లు

## - పేదల గృహనిర్మాణాలకు రూ.4 లక్షలు సాయం
## - టీడీపీ జిల్లా అధ్యక్షులు జగన్ మోహన్ రాజు వెల్లడి



మదనపల్లె,మేజర్ న్యూస్ : ఐదేళ్ల జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో పేద ప్రజలు అన్నమో రామచంద్ర అని ఆకలితో అలమటించారని, ఇప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం లో పేదలకు ఆకలి తీర్చేలా అన్న క్యాంటీన్లు ప్రారంభించడం సంతోషమని రాజంపేట పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చమర్తి జగన్మో హన్ రాజు, తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు తెలిపారు.శుక్రవారం మదనపల్లి పట్టణం నీరుగట్టువారి పల్లి, సంత బజార సమీపంలో ఎంతో అట్టహాసంగా అన్న క్యాంటీన్లను ప్రారంభించారు.ఈ ప్రారంభ కార్య క్రమానికి శ్రీరామ్ చినబాబు,చమర్తి జగన్ మోహన్ రాజులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అన్న క్యాంటీన్ల ముందు, రాజంపేట పార్లమెంట్ టిడిపి కార్యాలయంలో మాట్లాడారు. స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించు కొని గుడివాడలో ఎంతో ప్రతిష్టాత్మకంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, నారా భువనేశ్వరమ్మ అన్న క్యాంటీన్ ప్రారంభించడం జరిగిందన్నారు. పేద, బడుగు, బల హీన వర్గాల ప్రజల ఆకలి తీర్చేలా ఇచ్చిన హామీ మేరకు అన్న క్యాంటీన్లను ప్రారంభించారన్నారు. పేదలకు సొంత ఇంటి కల నెరవేర్చలా ఒక్కో ఇంటికి రూ.4 లక్షలు ఇస్తున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు ఆర్.జె. వెంకటేష్, మధుబాబు, భవాని ప్రసాద్, దొరస్వామి నాయుడు, పఠాన్ ఖాదర్ ఖాన్, శ్రీనివాసులు, సీతప్ప, కోలార్ సుబ్రమణ్యం రాజు, నాదెండ్ల అరుణ్ తేజ, సర్పంచ్ ప్రభాకర్, సుబ్రహ్మణ్యంరెడ్డి, అన్వర్‌బాషా, మల్లికార్జున, హెూటల్ శంకర, మేకల రెడ్డి శేఖర్, సికిందర్ పాల్గొన్నారు.

# ఉత్తమ ఎఇగా అవార్డు అందుకున్న పురుషోత్తం



కెవిపల్లి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా పీలేరు సబ్ డివిజన్ విద్యుత్ శాఖ కార్యాలయంలో ఎఈగా పనిచేస్తున్న పురుషోత్తం 78స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా తిరుపతి సూపరెంట్ ఆఫ్ ఇంజనీర్ నుండి ఉత్తమ ఏఈగా అవార్డు స్వీకరించిన సందర్భంగా కార్యాలయ సిబ్బంది అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పురుషోత్తం మాట్లాడుతూ అవార్డు వచ్చినందున మరింత బాధ్యత నాపై పెరిగిందని పీలేరులో ఏఈగా బాధ్యతలు చేపట్టినప్పుడు నుంచి వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనిచేశానని ఇకముందు కూడా రైతులు, వినియోగదారులకు అందరికీ అందుబాటులో ఉండి మరింత సేవ చేస్తానని ఆయన తెలిపారు.

# మూడు ట్రాక్టర్లు సీజ్ 30 వేలు జరిమానా



రామాపురం మేజర్ న్యూస్: అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న మూడు ట్రాక్టర్లను సీజ్ చేసి 30,000 జరిమానా విధించినట్లు లక్కిరెడ్డిపల్లి ఎస్ఇబి ఇంచార్జ్ ఇన్స్పెక్టర్ జబీబుల్లా పేర్కొన్నారు మండల పరిధిలో వేర్వేరు చోట్ల అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను రసీబీ హెడ్ కానిస్టేబుల్ మోహన్ రెడ్డి సిబ్బంది కలిసి శుక్రవారం మూడు ట్రాక్టర్ల 12 టన్నుల ఇసుకతో సహా సీజ్ చేసి ట్రాక్టర్‌కు 10000 చొప్పున 30000 జరిమానా విధించినట్లు ఆయన తెలిపారు ప్రభుత్వ అనుమతులు లేకుండా రామాపురం లక్కిరెడ్డిపల్లి గాలివీడు మండలాల్లో అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు ఇసుక కావలసినవారు ముందుగా ప్రభుత్వా అనుమతి పొంది రవాణా చేసుకోవాలని ఆయన తెలిపారు.

# పేదవాడి ఫైవ్ స్టార్ హెూటల్ అన్నా క్యాంటీన్

## – ఎమ్మెల్యే షాజహాన్ బాషా కితాబు



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : పేదవాడి ఆకలి తీర్చే ఫైవ్ స్టార్ హెూటల్ అన్నా క్యాంటీన్ అని ఎమ్మెల్యే షాజహాన్ బాషా కితాబునిచ్చారు.శుక్రవారం మదనపల్లి పట్టణంలోని టమోటా మార్కెట్ యార్డు,సంతగేటు వద్ద రెండు అన్న క్యాంటీన్లను అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మదనపల్లి పట్టణానికి వివిధ ప్రాంతాల నుండి రైతులు,ప్రజలు నిరంతరం వచ్చిపోతుంటారన్నారు. ఈ నేపథ్యంలో వారు ఎక్కడైనా టిఫిన్ లేదా భోజనం కడుపునిండా చేయాలంటే ఖర్చు అవుతుందన్నారు.దీనిని దృష్టిలో ఉంచుకొని 2014లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్న క్యాంటీన్ల పథకానికి శ్రీకారం చుట్టాలన్నారు. అందులో మూడు రకాల టిఫిన్, మధ్యా హ్నం, రాత్రి భోజనాలు కేవలం రూ.5 లకే అందజేసి పేదలకు అండగా నిలిచా రన్నారు. అయితే 2019లో అధికారంలోకి వచ్చిన వైకాపా అన్నా క్యాంటీన్ల వ్యవస్థను రద్దు చేసి పేదల కడుపు కొట్టిందని విమర్శించారు. తిరిగి 2024లో అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ అన్నా క్యాంటీన్ల వ్యవస్థను పునరుద్ధరించి పేదల కడుపు నింపుతున్నారని కొనియాడారు.అన్న క్యాంటీన్లు ప్రారంభం కావడంతో దినసరి కూలీలు, రైతులు, ప్రజల్లో ఆనందం వెల్లివిరిసిందన్నారు. ఈ కార్య క్రమంలో సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్,కమిషనర్ కే.ప్రమీల,తహసిల్దార్ ఖాజాబీ, తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు, టిడిపి నాయకులు నాదెళ్ల విద్యాసాగర్, నాగూర్‌వలి, కౌన్సిలర్ తులసి, రామకృష్ణ ఆచారి, బొమ్మిశెట్టి పురుషోత్తం, యర్రబెల్లి వెంకటరమణారెడ్డి,డ్యాన్స్ రెడ్డెప్ప, మోడెంసిద్ధప్ప, జనసేన శ్రీ రామ రామాంజనేయులు, దారం అనిత, నవీన్ చౌదరి, మార్పురి నాగార్జున బాబు,షంషీర్,బీదం గురునాథ్ యాదవ్,జెసిబి వేణు, జెసిబి మధుసూదన్ రెడ్డి, సొసైటీ రామచంద్ర, బండి పవన్ కుమార్,కమాలమర్రి కృష్ణ, కంచర్ల మల్లికార్జున నాయుడు,రైస్ మిల్‌శశి, బెల్లెరెడ్డి ప్రసాద్, జోళపాలెం దేవేంద్ర (చిన్ని), కుర వంక ఉపసర్పంచ్ బైగారి భారతి నాయుడు, వేమయ్య, దుబ్బిగాళ్ల భాస్కర్, జీవి నాయుడు టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# కష్టపడిన ప్రతి కార్యకర్తకి పార్టీ తోడుగా ఉంటుంది

## నిరుపేదలను ధనికులను చేయడమే సీఎం చంద్రబాబు ధ్యేయం

## టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు వెల్లడి

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :**

తెలుగుదేశం పార్టీలో కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు అపోహలు అవసరం లేదని అన్నమయ్య జిల్లా టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు పేర్కొన్నారు. శుక్రవారం మొట్టమొదటిసారిగా రెండు అన్న క్యాంటీన్ల ప్రారంభోత్సవం చేసిన సందర్భంగా జిల్లా అధ్యక్షుడు సందర్శించడం జరిగింది. అనంతరం రాజంపేట పార్లమెంటు తెలుగుదేశం పార్టీ కార్యా లయంలో ఏర్పా టు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు, కష్టకాలంలో అండగా నిలబడ్డ ప్రతి ఒక్కరికి గుర్తింపు తోపాటు పదవులు లభిస్తాయిని ఇందుకోసం వినూత్న పద్ధతుల ద్వారా సరైన స్థానంలో సరైన వ్యక్తిని పెట్టడం కోసం, నిస్వార్ధంగా పార్టీ కోసం పనిచేసిన వారికి గుర్తింపు ఇవ్వడం కోసం క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగిందన్నారు. కాగా జిల్లాలో మొట్టమొదటిసారిగా పార్టీలో పదవులు కలిగిన వారికి ఆహ్వా నము, ప్రాధాన్యత లేదని విమర్శలు గుప్పుమన్నాయి. ఈ నేపథ్యంలోనే ఎమ్మెల్యే ప్రారంభోత్సవం చేసిన అనంతరం జిల్లా అధ్యక్షుడు వాటిని సందర్శించడం ప్రాధాన్యత సంతరించుకుంది. 2024 ఎన్నికల్లో చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన అనంతరం పేదల పక్షపాతిగా మారిపోయారని ఆర్థిక ఇబ్బందులు ఎన్ని ఉన్నా పేదల ఆకలి తీర్చడానికి అన్న క్యాంటీన్లకు ప్రాధాన్యత ఇచ్చామన్నారు. అనంతరం తెలుగు





యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చే ప్రక్రియ వేగంగా అమలు జరుగుతొంద న్నారు. రానున్న రోజుల్లో సూపర్ సిక్స్ పథకాలు జిల్లా మంత్రి పర్యవేక్షణలో మరింత ప్రతిష్టాత్మకంగా అమలు కానున్నాయన్నారు. రాజంపేట పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి యాదగిరి దొరస్వామి నాయుడు మాట్లాడుతూ కొత్తగా పార్టీలోకి వచ్చిన వారు పార్టీ విధేయులుగా సేవలు అందించాలని పార్టీ కోసం శ్రమించిన వారి సభ్యత్వాలు పరిశీలించి న్యాయం చేయడం జరుగుతుందని చెప్పారు. కార్య క్రమంలో పట్టణ అధ్యక్షులు భవానిప్రసాద్, మండల అధ్యక్షులు దేవరింటి శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ పఠాన్ ఖాదర్ ఖాన్, హెూటల్ శంకర్, అరుణ్ తేజ్, ప్రణయ్ రాయల్, కాశీ శ్రీరామ్ వాల్మీకి,సుబ్రహ్మణ్యం రెడ్డి, మల్లెం ప్రకాష్ నాయుడు, పసుపులేటి శ్రీనివాసులు, మహబూబ్ ఖాన్, సికిందర్ పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# వైభవంగా వరలక్ష్మి దేవి వేడుకలు

కడప ఐటిఐ సర్కిల్, మేజర్‌న్యూస్: ఉమ్మడి కడప జిల్లా వ్యాప్తంగా శుక్రవారం వరలక్ష్మీదేవి వేడుకలు నిర్వహించారు. శ్రావ ణమాసంలో పౌర్ణమికి ముందు వచ్చే రెండో శుక్రవారం లక్ష్మీదేవి వేడుకలు జరుపుకోవాలని ఆనవాయితీ. శ్రావణమాసం మహిళలకు ఎంతో ఉత్సాహాన్ని నింపుతుంది. నెల పొడవునా వ్రతాలు నోములు వంటి వాటికి మహిళలు అధిక ప్రాధాన్యతను ఇస్తారు. తమ వాంఛలను సిద్దింపజేయాలని అమ్మవా రిని వేడుకుంటారు. శ్రావణమాసం శుక్లపక్షంలో వచ్చే శుక్రవారాన్ని వరలక్ష్మీ వ్రతంగా జరుపుకోవాలని హిందూ మతం ఆచారం. విష్ణుమూర్తి భార్య వరలక్ష్మి దేవతగా భావిస్తారు. హిందూ మతం ప్రకారం ఈ పండుగ విశిష్టమైన ది. వరాలు ఇచ్చే దేవతగా వరలక్ష్మీ దేవిని సంప్రదాయబద్ధంగా భక్తి శ్రద్ధలతో కొలుస్తారు. వరలక్ష్మి దేవి పండుగ రోజున వీలు కాకపోతే శుక్రవారంలో కూడా ఈ వ్రతాన్ని చేసుకుంటారు. మతానికి ఆది దేవత లక్ష్మీదేవి ఒకనాటి రాత్రి సమయంలో చారుమతికి కలలో సాక్షాత్కరించిందని కథ వాడుకలో ఉంది. నేను అన్న భావన భావన వదిలి పిల్లలందరూ కూడా వ్రతాన్ని ఆచరించాలని చారుమతి ఒక పాఠం నేర్పిందని పెద్దలు చెబు తున్నారు. నిశ్చలమైన భక్తి ఏకాగ్రత ఉంటే చాలని ఈ వ్రతం ఎంతో మంగళకరమైందని మహిళలు చెబుతుంటారు అని చేయడం వల్ల లక్ష్మీదేవి కృపాకటాక్షాలు కలిగి సిద్ధిస్తుందని కలుగుతాయని మహిళలు దీర్ఘకాలం సుమంగళిగా ఉండేందుకు ధరించడం తప్పనిస తప్పనిసరిగా భావిస్తారు. సంపదలకంటే కేవలం ధన మాత్రమే కాదు ధాన్య సంపద పశుసంపద గుణ సంపద జ్ఞాన సంపద మొదలైనవి ఎన్నో వరాలు



లక్ష్మీదేవి ప్రసాదిస్తుందని మహిళలు భావిస్తారు. మహిళల వ్రతం ఫలించాలని ఆయురారోగ్యాలతో పాటు భోగభాగ్యాలను ప్రసాదించాలనిఆశిద్దాం.

# సిరిసంపదలు అందించు మహాలక్ష్మి

## వెల్లాల పుణ్యక్షేత్రంలో సామూహిక వ్రతం



రాజుపాళెం,మేజర్ న్యూస్: శ్రావణమాసంలో రెండో వారంలో ఎంతో ప్రాముఖ్యతగా నిర్వహించుకునే వరలక్ష్మి వ్రతాన్ని ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రమైన వెల్లాలలో శుక్రవారం ముత్తయిదు మహిళలచే సామూహికంగా నిర్వహించారు. ఈ వ్రతంలో పాలుపంచుకునేందుకు చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద ఎత్తున మహిళలు తరలి వచ్చారు ఆలయ ఆవరణంలోని శ్రీ సంజీవరాయ స్వామి కళ్యాణమండపం వేదికగా దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ఈ సామూహిక శ్రావణ లక్ష్మి వ్రతాన్ని నిర్వహించారు ప్రత్యేక ఆసనంపై శ్రావణ వరలక్ష్మి ప్రతిమను కూర్చుండబెట్టి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం మహిళలచే ఈ వ్రతాన్ని ఆచరింపజేశారు వరాలు అందించు వరమహాలక్ష్మి అంటూ మహిళా భక్తులు కీర్తించారు.అమ్మవారి కంకణాలు ధరించి ఎంతో నిష్ఠతో వ్రతంలో కూర్చుని తమను అనుగ్రహించి పంటలు బాగా పండి సిరిసంపదలు అందించాలని మహిళలు అమ్మవారిని వేడుకున్నారు. అర్చకులు శ్రావణ లక్ష్మి విశిష్టతను మహిళా భక్తులకు వివరించారు.పూజ అనంతరం అమ్మవారి గాజులు,పసుపు కుంకుమ, జాకెట్టు దేవాదాయశాఖ తరఫున ఇక్కడ వ్రతంలో కూర్చున్న మహిళలకు అందజేశారు. శ్రీ సంజీవరాయస్వామి అన్నదాన సత్రంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో బి.వి.నరసయ్య వెల్లాల రూరల్ డెవలప్మెంట్ కార్యదర్శి జి. లక్ష్మీనారాయణ రెడ్డి ఆలయ మాజీ చైర్మన్ రామ సుబ్బారెడ్డి సీనియర్ అసిస్టెంట్ రామ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# చెన్నకేశవ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో టిడిపి శ్రేణులు



తొండూరు మేజర్‌న్యూస్ : పులివెందులనియోజకవర్గం ,తొండూరు మండలం మడురు గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ చెన్న కేశవ స్వామి విగ్రహలి ప్రతిష్ఠ పూజా కార్యక్రమంలో పులివెందుల టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి బిటెక్ రవి సోదరుడు మారెడ్డి జోగిరెడ్డి టిడిపి శ్రేణులు పాల్గొన్నారు. కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం ప్రతిష్ట కార్యక్రమా లకు హాజరైన జోగిరెడ్డి టిడిపి శ్రేణులను గౌరవంగా ఆహ్వానించి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ నిర్వహకులు జోగిరెడ్డిని దుశ్యాలువతో సత్కరిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెన్నకేశవ స్వామి ఆలయ ప్రతిష్ట పూజా కార్యక్రమాలకు హాజరు కావడం దేవుడు కల్పించిన వరమని, ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందించేందుకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని ఆలయ నిర్వాహకులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు భక్తులు టిడిపి శ్రేణులు పాల్గొన్నారు.

## నారా లోకేష్‌ని కలసిన డాక్టర్ ఓబులాపురం రాజశేఖర్



కలసపాడు మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారిని ఉండవల్లిలోని తన నివాసంలో గురువారం మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. అనంతరం డాక్టర్ ఓబులాపురం రాజశేఖర్ మాట్లాడుతూ మంత్రిని కలిసిన సందర్భంగా బద్వేలు నియోజక వర్గంలో పలు గ్రామాలలో అభివృద్ధిపై వీలైనంత త్వరగా దళిత బడుగు వర్గాల అభ్యున్నతి కృషి చేయాలని కోరారు. నియోజకవర్గ సమస్యలపై వివరించంగా ఆయన సానుకూలంగా స్పందించారని రాజశేఖర్ తెలిపారు.

## ఘనంగా ఆప్ అధినేత జన్మదిన వేడుకలు



వేంపల్లె, మేజర్‌న్యూస్:ఆమ్‌ఆద్మీపార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ జన్మదిన వేడుకలను ఆ పార్టీ జిల్లా కోఆర్డినేటర్ రహంతుల్లా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆప్ నాయకులు కేక్ కట్ చేసి వేడుకలు చేపట్టారు. రహంతుల్లా మాట్లాడుతూ మెరుగైన విద్య-వైద్యం ప్రతి పౌరునికి అందించాలనే సంకల్పంతో ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ పార్టీని స్థాపించారన్నారు. ఢిల్లీ, పంజాబ్ రాష్ట్రాల్లో విద్యా, వైద్యం, విద్యుత్, సాగు-త్రాగునీరు, అవినీతి రహిత ప్రజా పాలన అందిస్తున్న ఎకైక ప్రభుత్వం ఎదైనా ఉందంటే ఆప్ మాత్రమే అన్నారు. అలాంటి పాలన అందిస్తున్న ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ను ఏపి ప్రజలు ఆశీర్వదించాలన్నారు. అహ్మద్, బాబ్జీ, షఫీ, అబ్దుల్, రెహమాన్, చాను తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ అంకాలమ్మ ఆలయంలో ఘనంగా వరలక్ష్మీ వ్రతం





పులివెందుల మేజర్ న్యూస్ : పులివెందుల పట్టణంలోని శ్రీ అంకాలమ్మ ఆలయంలో శుక్రవారం శ్రీ వరలక్ష్మి దేవి వ్రతం ఘనంగా నిర్వహించారు. ఎండోమెంట్ ఈవో వెంకటరమణ, అంకాలమ్మ దేవస్థానం చైర్మన్ తిరుమలశెట్టి వెంకటప్రసాద్ నేతృత్వంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అర్చక స్వామి గోపీనాథ్ శర్మ ఆధ్వర్యంలో అంకాలమ్మ దేవస్థాన ప్రధాన అర్చకులు రోల్ల చంద్రశేఖర, సురేష్ బాబుల పర్యవేక్షణలోఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి చరిత్రను, వ్రత కల్ప విధానాన్ని భక్తులకు గోపీనాథ్ శర్మ వివరించారు. అనంతరం తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎండోమెంట్ సిబ్బంది, భక్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సకల శుభకరం వరలక్ష్మి వ్రతం

### డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి



పులివెందుల మేజర్‌న్యూస్: వరలక్ష్మి వ్రతం సకల శుభకరం, సన్మంగళదాయకం, జగదానందకరమని కాంగ్రెస్ సీనియర్ నేత డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. శుక్రవారం పులివెందులలోని శ్రీచక్ర సహిత శ్రీమహాలక్ష్మి దేవస్థానాన్ని తులసిరెడ్డి దంపతులు దర్శించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రావణమాసంలో తలబెట్టే పనులకు లక్ష్మిదేవి ఆశీర్వాదం ఉంటుందన్నారు. ఈ మాసంలో వచ్చే శుక్రవారానికి ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు.

## ఎస్పీ హర్షవర్ధన్ రాజును కలిసిన ప్రపంచ మానవ హక్కుల అవగాహన సంఘం సభ్యులు



కడప మేజర్ న్యూస్ : కడప జిల్లా ఎస్పీ హర్ష వర్ధన్ రాజును బుధవారం ప్రపంచ మానవ హక్కుల అవగాహన సంఘం గ్రా వ్యవస్థాపకులు జాతీయ చైర్మన్ కాసల కోనయ్య గౌరవపూర్వకంగా కలిసి పుష్పగిచ్ఛమిచ్చి శాలువా తో సత్కరించారు, అనంతరం విలేకరుల సమావేశంలో జాతీయ చైర్మన్ కాసల కోనయ్య మాట్లాడుతూ మానవుడు తన హక్కులు తెలుసుకోవాలి అనే వినాదంతో ముందుకు వెళుతున్న ప్రపంచ మానవ హక్కుల అవగాహన సంఘం అని ఎస్పీ హర్షవర్ధన్ రాజును కలిసి తెలపడం జరిగిందన్నారు, సంస్థ విధి విధానాలు సమస్త చేపడుతున్న కార్యక్రమాలను వివరించడం జరిగింద న్నారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక విభాగ చైర్మన్ టి ఓబులేసు, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసులు రెడ్డి, రాయలసీమ రీజినల్ చైర్మన్ ఎన్ సురేష్ బాబు, రాయలసీమ వర్కింగ్ చైర్మన్ రామకృష్ణ, రాయలసీమ ప్రధాన కార్యదర్శి శివప్రసాద్, రాయలసీమ మీడియా విభాగ చైర్మన్ జి రాఘవ, రాయలసీమ కోఆర్డినేటర్ సుబ్బరామయ్య, రాయలసీమ ఈసీ సభ్యుడు వెంకట సుబ్బయ్య, కడప జిల్లా చైర్మన్ లోకేష్, జిల్లా వైస్ చైర్మన్ శివప్రసాద్, జిల్లా మహిళా చైర్ పర్సన్ శిల్పా రెడ్డి, జిల్లా మైనారిటీ చైర్మెన్ జాకీర్, జిల్లా ఎస్సీ ఎస్టీ చైర్మన్ సుబ్బయ్య, జిల్లా మైనారిటీ వైస్ చైర్మన్ గౌస్ మహమ్మద్, కమలాపురం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చెన్నకేశవులు, కడప మండల ఎస్సీ సెల్ చైర్మన్ రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## గాయనీ గాయకులకు సువర్ణావకాశం

కడప కల్చరల్ మేజర్ న్యూస్: సరిగమప నిర్వహిం చిన 15 సీజన్లలో ఎంతోమంది గాయనీగా యకులు ప్రేక్షకులకు పరిచయం చేసింది జీ తెలుగు. విజయవంతం గా 15 సీజన్లు పూర్తి చూసుకున్న జీ తెలుగు 'సరిగమప సీజన్ 16- ది నెక్స్ట్ సింగింగ్ యూత్ ఐకాన్'ను ప్రారంభించడానికి సిద్ధమవుతోంది. ఇందులో భాగంగా తెలుగు రాష్ట్రాల్లో విస్తృతంగా ఆడిషన్స్ నిర్వహిస్తోంది. ప్రతిభా వంతులైన గాయనీగా యకులు ఈ సువర్ణావకాశాన్ని వినియోగించు కునే అవకాశం అందిస్తోంది. ఆగస్టు 19న కర్నూల్ లోని సేయింట్ జోసప్స్ డిగ్రీ కాలేజీ సుంకేసుల రోడ్ నందు అడిషన్స్ జరుగునున్నాయి. వివరాలకు 9154670067 కు సంప్రదించండి. మీరు పాట పాడిన తమ వీడియోలను 9154670067 నెంబర్ కు వాట్సాప్ ద్వారా పంపవచ్చు. ఇంకెందుకు ఆలస్యం జీ తెలుగు 'సరిగమప సీజన్ 16 ది నెక్స్ట్ సింగింగ్ యూత్ ఐకాన్' టైటిల్ కోసం మీరూ పోటీలో పాల్గొనండి!

## ఎస్ఐ అనిల్ కుమార్‌కు శుభాకాంక్షలు తెలిపిన దివ్యాంగులు



పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ : పులివెందుల పట్టణ నూతన ఎస్సైగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన అనిల్ కుమార్ ను అర్బన్ పోలీస్ స్టేషన్ లో కలిసిన దివ్యాంగులు ఆయనను దుశ్శాలువాతో ఘనంగా సత్కరించి, రెండోసారి పులివెందుల పట్టణ ఎస్ఐ గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా అభినందనలు తెలుపుతూ, పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణలో రాజీలేని పోరు కొనసాగించి, అక్రమార్కుల పాలిట సింహస్వప్నంగా మారి, ప్రజలకు అండగా నిలవాలని, అదేవిధంగా అనాథలను, నిరుపేదలను, దివ్యాంగులను వివిధ రకాలుగా వేధిస్తున్న వ్యక్తులపై వికలాంగుల హక్కుల చట్టం - 2016 ప్రకారం కఠినచర్యలు తీసుకోవాలని కోరుతూ చట్టం నియమనిబంధనల పుస్తకాన్ని అందజేశారు. అలాగే అవయవాలులేని దివ్యాంగులకు సేవాకార్యక్రమాలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ, అవయవాలు లేని విభిన్నప్రతిభావంతులైన దివ్యాంగులకు తనవంతు తప్పక చేయూత నందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్ర అధ్యక్షులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, పట్టణ కార్యదర్శి శీలం సునీల్, కార్యవర్గ సభ్యులు బాబు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సంకటహర గణపతి తృతీయ వార్షికోత్సవం



బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్: ప్రముఖ పుణ్యక్షేత్రమైన బ్రహ్మంగారి మఠంలోని శ్రీ ఈశ్వరి దేవి మఠం నందు ఆలయ ప్రాంగణంలో కొలువైన శ్రీ సంఘట హర గణపతి స్వామివారి ప్రతిష్ట తృతీయ వార్షికోత్సవం ఈనెల 18న ఘనంగా జరుగు నున్నట్లు కార్య నిర్వహణ అధికారి జగన్మోహన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమాలు జగన్మాత శ్రీ శ్రీ శ్రీ ఈశ్వరి దేవి మఠం మఠాధిపతులు పాల్గొన్నారు.

## యాదల శేషగిరి స్కూల్లో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

### జెండావిష్కరణ చేసిన కరస్పాండెంట్ ఆంజనేయులు(అంజి)..



వల్లూరు మేజర్ న్యూస్ మండల పరిధిలోని శ్రీ యాదల శేషగిరి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులతో కలిసి జాతీయ జెండా ఆవిష్కరించిన స్కూల్ కరస్పాండెంట్ ఆంజనేయులు (అంజి), పాఠశాలలోని స్వాతంత్ర సమరయోధుల వేషధారణలో అలరించిన విద్యార్థిని విద్యార్థులు, అనంతరం వల్లూరు గాంధీ సెంటర్లోని గాంధీ విగ్రహం వరకు విద్యార్థులతో కలిసి ర్యాలీగా వెళ్లి గాంధీ విగ్రహానికి పూలమాల వేశారు, ఈ సందర్భంగా కరస్పాండెంట్ ఆంజనేయులు (అంజి) మాట్లాడుతూ మన భారతదేశంలో స్వాతంత్రం కోసం ఎంతోమంది మహనీయులు ఎన్నో శాంతియుత పోరాటాలు దీక్షలు చేసి బ్రిటిష్ బానిస సంకెళ్ల నుంచి విముక్తి కలిగించేందుకు ప్రాణ త్యాగాలు చేశారని గుర్తు చేశారు, అందులో ముఖ్యంగా మహాత్మా గాంధీ దేశ నలుమూలల తిరిగి ప్రజలను మేల్కొల్పి స్వాతంత్రం కోసం పాటుపడాడని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..